ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం, 12 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 39 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు, చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జూన్ 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**సభ్యుల ప్రమాణం..కొత్త స్పీకర్ ఎంపిక**



న్యూఢిల్లీ,జూన్11: కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరిన వేళ, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను కూడా నిర్వహించేందుకు కసరత్తు మొదలయ్యింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ఛార్జిషీటు దాఖలు



హైదరాబాద్,జూన్11: తెలంగాణలో సంచనలం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి మార్చి 10న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. ఇప్పటి వరకు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావును మిగతా 2లో..

### నీట్ పరీక్ష రద్దు చేయడం

# కుదరదు

**దానికున్న ప్రతిష్టను దెబ్బతీయడమే అవుతుంది**

**నీట్ అక్రమాలపై పిటిషన్‌ను విచారించిన సుప్రీం**

**విచారణను జూలై 8కి వాయిదా వేసిన ధర్మాసనం**



న్యూఢిల్లీ,జూన్11: వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ - 2024 పరీక్షలో అవతవకలు జరిగినట్లు గత కొన్ని రోజులుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్న క్రమంలోనే నీట్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలైంది. దీనిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అమనుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. మిగతా 12లో..

## తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

**96.90 శాతం మంది అభ్యర్థులు అర్హత**

హైదరాబాద్,జూన్11: తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం ఫలితాలను ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఎంజీ వర్సిటీ ఇంఛార్జి విసి నవీన్ మిట్టల్ విడుదల చేశారు. మొత్తం 96.90 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం టీజీ ఎడ్‌సెట్ పరీక్షను మే 23న నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 33,879 మంది మిగతా 12లో..

## నేడు టెట్ ఫలితాల విడుదల

**అధికారిక వెబ్‌సైట్లో పొందుపరిచిన విద్యాశాఖ**

హైదరాబాద్,జూన్11: తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలు జూన్ 12న బుధవారం విడుదల కానున్నాయి. టీచర్ పోస్టుల కోసం ఎదరుచూస్తున్న అభ్యర్థులు మిగతా 12లో..

### విచారణకు హాజరైన వారంతా

## అఫిడవిట్లు ఇవ్వాలి

**కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ వెల్లడి**

హైదరాబాద్,జూన్11: ఈ నెల 25వ తేదీలోపు తమ విచారణకు హాజరైన వారందరూ అఫిడవిట్లు ఫైల్ చేయాలని, తప్పుడు అఫిడవిట్లు ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కాళేశ్వరం కమిషన్ చీఫ్ పీసీ ఘోష్ చెప్పారు. మంగళవారం ఆయన జలసౌధలో మీడియాతో చిట్ చాట్ చేశారు. తాజాగా 20 మందితో సమావేశమైనట్టు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన, తెలిసిన అంశాలన్నింటినీ అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని చెప్పామని అన్నారు. రెండురోజుల పాటు ఇంజినీర్లతో సమావేశమైనట్టు తెలిపారు. రేపటి నుంచి ఏం చేయాలనేదానిపై జాబితాను సిద్ధం చేస్తామని అన్నారు. త్వరలో నిర్మాణ సంస్థలనూ విచారణకు పిలుస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో అధికారుల పేర్లు ఉంటే వారికి కూడా నోటీసులు ఇస్తామని ఘోష్ వెల్లడించారు. బ్యారేజీలు సరిగా పనిచేస్తే ప్రజలకు ఎంతో లాభం జరుగుతుందని అన్నారు. ఎక్కడో ఏదో తప్పుడు లెక్కల వల్ల ఇలా జరిగినట్టు అనిపిస్తోందని తెలిపారు.



### విద్యుత్ కొనుగోళ్ల

# దర్యాప్తు..

**కేసీఆర్‌కు నోటీసులు జారీ**



హైదరాబాద్,జూన్11: తెలంగాణలో విద్యుత్ కొనుగోళ్ల అంశంలో దర్యాప్తు వేగంగా సాగుతోంది. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తెలిపారు. యాదాద్రి విద్యుత్కేంద్రం నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ కరెంటు కొనుగోలుకు గత ప్రభుత్వం అనుసరించిన విధానంపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ నరసింహారెడ్డి జ్యుడిషియల్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈ అంశంలో కేసీఆర్, సురేశ్ చందా, అజయ్ మిశ్రా సహా 25 మందికి నోటీసులు ఇచ్చినట్లు జస్టిస్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. వివరణ ఇచ్చేందుకు కేసీఆర్ జులై 30 వరకు సమయం అడిగారని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో.. పదేళ్లు సీఎంగా ఉన్న సమయంలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించిన విషయాలపై.. మీ పాత్ర ఏంటో చెప్పాలంటూ పవర్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. 2024, జూన్ 30వ తేదీలోపు కేసీఆర్ సమాధానం ఇవ్వాలంటూ నోటీసుల్లో స్పష్టం చేసింది పవర్ కమిషన్. దీనిపై కేసీఆర్ బృందం స్పందించిందని.. జులై 30వ తేదీలోపు సమాధానం ఇవ్వటానికి సమయం కావాలని కేసీఆర్ కోరినట్లు కమిషన్ వెల్లడించింది. జూన్ 30వ తేదీలోపు సమాధానం చెప్పాలని కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ ఇచ్చే సమాధానం సంతృప్తిగా లేకపోతే ప్రత్యక్ష విచారణకు పిలుస్తామని కమిషన్ వివరించింది. జూన్ 30వ తేదీలోపు లిఖితపూర్వక సమాధానం ఇవ్వాల్సి ఉంది కేసీఆర్.. ఆ సమాధానంపై కమిషన్ సంతృప్తి చెందకపోతే.. నేరుగా విచారణకు కేసీఆర్ హాజరుకావాల్సి ఉంటుంది . భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్ ఘఢ్ విద్యుత్ ఒప్పందాలపై అప్పటి సీఎంగా కేసీఆర్ పాత్రపై ఉన్న అనుమానాలు, లోగుట్టుపై ఉన్న సందేహాలకు కేసీఆర్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీలో ఘోరం

**విమాన ప్రమాదంలో ఉపాధ్యక్షుడు దుర్మరణం**

**భార్య సహా.. తొమ్మిదిమంది మృత్యువాత**

న్యూఢిల్లీ,జూన్11: తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా (51) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన భార్యతో సహా విమానంలో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా కార్యాలయం మిగతా 2లో..



### రామోజీ మరణం

# తీరనిలోటు

**కుటుంబ సభ్యులకు సిఎం రేవంత్ పరామర్శ**

హైదరాబాద్,జూన్11: రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీ రావు కుటుంబ సభ్యులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన రామోజీరావు చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆరోజు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో ఉండటంతో రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించ లేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని 'ఈనాడు' ఎండీ మిగతా 2లో..



## ఆహారం కల్తీచేసే వారిపై కఠినచర్యలు

**మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరిక**



హైదరాబాద్,జూన్11: ఆహారం కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర మిగతా 2లో..

### యూపి పవర్ గ్రిడ్‌లో

## అగ్నిప్రమాదం

**దేశ రాజధాని ఢిల్లీకి కరెంట్ కష్టాలు**


న్యూఢిల్లీ,జూన్11: హీట్‌వేవ్, నీటి సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న దేశ రాజధాని దిల్లీపై మరో పిడుగు పడింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి భారీగా కరెంట్ కోతలను ఎదుర్కొంటోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మండోలాలోని పవర్ గ్రిడ్‌లో అగ్నిప్రమాదం జరగడంతో దిల్లీ వాసులకు ఈ కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. నగరానికి ఈ గ్రిడ్ నుంచి 1500 మెగావాట్ల విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ అగ్ని ప్రమాదం గురించి దిల్లీ మంత్రి అతిశీ వెల్లడించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత నుంచి దిల్లీలోని పలు ప్రాంతాల్లో కరెంట్ కోతలు ఉన్నాయి. దేశంలో విద్యుత్ సరఫరా కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఉంది కాబట్టి.. మిగతా 2లో..

## ఒడిషాలో నేడు కొలువుదీరనున్న బిజెపి ప్రభుత్వం

**కొత్త సిఎంగా గిరిజన నేత మోహన్‌చరణ్ మాఝీ ప్రమాణస్వీకారానికి హాజరుకానున్న ప్రధాని మోడీ**

భువనేశ్వర్,జూన్11: ఇటీవలి ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపికి ఆదరణ తగ్గినా, ఒడిషాలో మాత్రంబిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నది. దీంతో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒడిషా చేరింది. ఈ క్రమంలోఒడిశా నూతన ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. మోహన్ చరణ్ మాఝీని మిగతా 2లో..





### హైదరాబాద్‌లో

## దంచికొట్టిన వాన

**పలు ప్రాంతాలు జలమయం**


హైదరాబాద్,జూన్11: హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జోరువాన పడింది.. చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో వాన పడుతోంది. కుకట్‌పల్లి, కేపీహెచ్‌పీ, మియాపూర్, ఎల్‌బీ నగర్,ఉప్పల్, కాప్రా, మేడ్చల్‌లో కూడా కుండపోత వాన కురుస్తోంది. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక పలు చోట్ల హైదరాబాద్ రోడ్లు మిగతా 2లో..

## చైనాకు ధీటుగా భారత్ సమాధానం

**అరుణాచల్‌పై పేర్ల మార్పుపై సీరియస్**

**టిబెట్‌లో 30 ప్రాంతాలకు పేర్లు మార్చేయోచన?**

న్యూఢిల్లీ,జూన్11: అరుణాచల్ విషయంలో చికాకు పెడుతున్న చైనాకు గట్టి బుద్ధి చెప్పాలని భారత్ నిర్ణయించింది. ఈ మేరకు డ్రాగన్ కంట్రీ చైనాకు భారత్ గట్టి సమాధానం ఇస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ తమదే అని పదేపదే ప్రకటిస్తున్న చైనా, ఆ రాష్ట్రంలోని పలు ప్రాంతాల పేర్లను మార్చడం పరిపాటిగా మారింది. అయితే, దెబ్బకుదెబ్బగా భారత్ కూడా టిబెట్‌లోని 30 ప్రాంతాలకు పేర్లు మార్చాలని భావిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేబినెట్ టిబెట్ ప్రాంతంలోని 30 ప్రాంతాలకు పేరు మార్చాలనే నిర్ణయానికి ఆమోదం తెలిపినట్లు సమాచారం. చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయాలనే మిగతా 2లో..



### కారుణ్య నియామక వయస్సు

## 40 ఏళ్లకు పెంపు

హైదరాబాద్,జూన్11: సింగరేణి కారుణ్య నియామక ఉద్యోగార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. వారసుల గరిష్ఠ వయోపరిమితిని 35 ఏండ్ల నుంచి 40 ఏండ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని 2018 మార్చి 9వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు సింగరేణి వెల్లడించింది. మిగతా 2లో..



### ఎన్‌డిఎ మంత్రివర్గం

# 'పరివార్ మండల్'

**వారసులకే మంత్రిపదవుల్లో పెద్దపీట**

**పలువురి పేర్లు ప్రస్తావిస్తూ రాహుల్ విమర్శలు**

**ప్రియాంక పోటీచేసివుంటే మోడీ ఓడిపోయేవారు**

**రాయబరేలి పర్యటనలో రాహుల్ సంచలన వ్యాఖ్య**

న్యూఢిల్లీ,జూన్11: ఆనువంశిక రాజకీయాలపై మోడీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం తూర్పారబట్టారు. ఎన్‌డిఎ మంత్రివర్గాన్ని 'పరివార్ మండల్' అని ఆయన అభివర్ణించారు. మోడీ 3.0 ప్రభుత్వంలో పలువురు మంత్రులు రాజకీయ కుటుంబాల నుంచి వచ్చినవారేనని రాహుల్ పేర్కొన్నారు. 'తరాల పోరాట సంప్రదాయాన్ని, సేవను, త్యాగాన్ని ఆశ్రితపక్షపాతంగా పేర్కొనేవారు తమ 'సర్కారీ పరివార్'కు అధికార విల్లును పంచిపెడుతున్నారు' అని రాహుల్ 'ఎక్స్' పోస్ట్‌లో ఆరోపించారు. 'మాటలు, చేతలకు మధ్య ఈ తేడా పేరు నరేంద్ర మోడీ' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎన్‌డిఎ 'పరివార్ మండల్'లో భాగంగా మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ మిగతా 2లో..





### స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై

## దృష్టి పెట్టండి

**అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు**

హైదరాబాద్,జూన్11: తెలంగాణ వ్యాప్తంగా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేసి చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మిగతా 2లో..

## ఈశ్వర్ కు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

జన్నారం, జూన్ 11(ప్రజాజ్యోతి):
జన్నారం మండలంలోని కిస్టాపూర్ గ్రామ జడ్పీ పాఠశాల టెన్త్ పేపర్ రాథోడ్ ఈశ్వర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు అందుకున్నారు. హైదరాబాదులో టెన్త్ టాపర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఆ



సమావేశంలో పాల్గొనే అవకాశం ఈశ్వర్ కు దక్కింది. ఈ సందర్భంగా టెన్త్ పరీక్షలలో 10 జిపిఎ సాధించిన ఈశ్వర్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈశ్వర్ కు సీఎం సూచించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయించడానికి ముందుకు కదిలిన అల్లూరి మల్లా రెడ్డి

నిర్మల్, జూన్ 11(ప్రజాజ్యోతి):
పార్లమెంటు ఎన్నికల ప్రచారములో భాగంగా ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు మాకు బస్ సౌకర్యం కల్పించమని కోరారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ఉన్నది కోడ్ ముగిసిన తరువాత తప్పకుండా అధికారులతో మాట్లాడి గ్రామాలకు బస్ వచ్చేలా కృషి చేస్తాము అని చెప్పిన విధంగానే మంగళవారం రోజు నిర్మల్ బస్ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి ని నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లా రెడ్డి , నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబరి గంగాధర్ డిపో మేనేజర్ ని కలసి అక్కాపూర్, ముటాపూర్,న్యూ వెల్మల్, బొప్పారం,కూచన్ పెల్లి మీదుగా సోన్ మండల కేంద్రము వరకు అలాగే న్యూ పోచంపాడ్,భాగ్యనగర్,కిసాన్ రావ్ పెట్, మేడిపెల్లి, మామడ మండలములోని బురుగుపెల్లి తాండా మీదుగా బురుగుపల్లికి బస్ సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది.బస్ డిపో అధికారులు త్వరలోనే ఆయా గ్రామాలకు బస్ సౌకర్యం కల్పిస్థామని తెలిపినారు.

## తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన నిర్మల్ జిల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు



నిర్మల్, జూన్ 11(ప్రజాజ్యోతి):
మంగళవారం రోజున హైదరాబాదులోని తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ని నిర్మల్ జిల్లా జడ్పీటీల ఫోరం అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కలిసి శాలువాతో సన్మానం చేసి తెలంగాణ రాష్ట్రంలో జిల్లా పరిషత్ లకు నిధులు కేటాయించాలని కోరినారు అలాగే గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులు గాని పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గాని మండల పరిషత్ సంబంధించిన నిధులు కూడా విడుదల చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న బిల్లులు కూడా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లా పరిషత్ లకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని సిరిసిల్ల రాజయ్య కి విజ్ఞప్తి చేశారు అలాగే సిరిసిల్ల రాజయ్య నిధుల విడుదలకు ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ గీతా విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నిర్మల్, జూన్ 11(ప్రజాజ్యోతి):
నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గీతా విద్యాలయం పాఠశాలలో 1991-92 బ్యాచ్ ఐదవ తరగతి పూర్వ విద్యార్థులు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 32



సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుని రోజంతా తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపారు.

## మణికొండలో ఘనంగా పాకశాస్త్రం రెస్టారెంట్ ప్రారంభం

– ప్రారంభోత్సవంలో జబర్దస్త్ ఫేమ్ సినీనటి వర్ష సందడి

హైదరాబాద్ (ప్రజాజ్యోతి) : భోజన ప్రియులకు నోరూరించే వంటకాల రుచులను ఆతిథ్యం అందించేందుకు పాకశాస్త్రం రెస్టారెంట్ ను ఘనంగా



ప్రారంభించారు నిర్వాహకులు. మంగళవారం హైదరాబాద్లోని మణికొండ పైపులైన్ దారిలో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్ను జబర్దస్త్ ఫేమ్ సినీనటి వర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటి వర్ష మాట్లాడుతూ.. విభిన్న ఆహార రుచులను అందించేందుకు హైదరాబాద్ కేరాఫ్గా నిలుస్తుందన్నారు.తనకు మటన్, చికెన్ చాలా ఇష్టమని.. భోజన ప్రియులకు విభిన్న రుచులను అందించేందుకు, ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు అన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు రాజు బడుగు, మీనాక్షి మాట్లాడుతూ.. మణికొండలో 'పాకశాస్త్రం' తెలుగు కిచెన్స్ పేరుతో రెస్టారెంట్ని ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మా రెస్టారెంట్లో అన్ని తెలుగు రుచులతో పాటు చికెన్, మటన్, బిర్యానీ, పులవస్, డేసిర్ట్స్, బెవేరగెస్ అందుబాటులో తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నలమల్ల మూవీ డైరెక్టర్ రవి చరణ్, ఆర్టిస్ట్ విఠల్, భార్గవ దయ కనెక్షన్ డైరెక్టర్ ఎండి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి యూనియన్ ఎల్లపుడు కార్మికుల పక్షాన నిలబడుతుంది

### సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ

రామకృష్ణాపూర్, జూన్ 11, (ప్రజాజ్యోతి):
ఆర్కెపి సిహెచ్పి లో పిట్ కార్యదర్శి హరి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ద్వార సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ, బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ లింగయ్య పాల్గొన్నారు. అనంతరం బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు మాట్లాడుతూ ఏఐటియుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి డిపెండెంట్ల వయసు 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడానికి కృషి చేశారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి కార్మికుల సమస్యలపై నిరంతరం మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను దశలవారీగా సాధించి తీరుతామని అన్నారు. సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి యూనియన్ ఎప్పుడు కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిలబడుతుందని, స్వలాభం కోసం ఎన్నడూ ఆశించలేదని అన్నారు. రిటైర్డ్ కార్మికుల కోసం సిపిఆర్ఎంఎస్ కార్డు ఎనిమిది లక్షల పరిమితికి మించి ఖర్చు చేసే విధంగా యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలైన సొంతింటి పథకం పెర్క్స్ మీద ఇన్కంటాక్స్ వంటి సమస్యలను త్వరలోనే నెరవేరుస్తామని, సింగరేణి కార్మికులు నివసిస్తున్న క్వార్టర్స్ మరమ్మత్తులు కోసం జిఎం కార్యాలయంలో జిఎం స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడి మరమ్మత్తులు చేసే విధంగా యాజమాన్యాన్ని కోరుతామన్నారు.తాగు నీటి వ్యవస్థను డ్రైనేజీ వ్యవస్థను మార్చాలని సమస్యలు చర్చల ద్వారా సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ నాయకులు కృష్ణస్వామి, భాస్కర్, చంద్రు, తిరుపతి, కిషోర్ కుమార్, మండల శ్రీనివాస్, శ్రీధర్ రావు, ఆవుల మల్లమ్మ, బొంద్యాలు, గోన రాములు, లింగయ్య, అంగోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలి

### ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి

నిర్మల్ జూన్ 11 ( ప్రజా జ్యోతి )
ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో గల బస్సు డిపో ముందర ధర్నా చేసి ,డిపో మేనేజర్ కి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా, ప్రగతిశీల మహిళా సంఘం .(పి ఓ డబ్ల్యు )జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువ ప్రయాణాలు రాక,పోకలు కొనసాగిస్తున్నారని ,దీనివల్ల ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో,బస్సులు కొరత ఏర్పడడంతో ఉన్నబస్సుల్లో కిక్కిరిసిపోయిన జనంతో తల్లడిల్లి, ఊపిరి ఆడక సొమ్మసిల్లి పోతున్నారని, వృద్ధులు వికాలాంగులు చంటిపిల్ల తల్లులు ,పురుషులు బస్సుల్లో ఎక్కువ రద్దీ ఉండడంతో సీట్లు దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,కొన్ని సందర్భంలో సీట్ల కోసం కొట్టుకునే పరిస్థితి ఉందని చివరికి ఆర్టీసీ ఉద్యోగులపై కూడా అసభ్యకరమైన మాటలు దాడులు కూడా జరుగుతున్నాయని దీనిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కు ముందు రోజుకు సగటున 45 లక్షల ప్రయాణికులు ప్రయాణం చేస్తే ఇప్పుడు సగటున 55 లక్షల మంది ప్రయాణాలు కొనసాగిస్తున్నారని వీటికి సరిపడా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు రాష్ట్రంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని బస్సులతో పాటు కొత్త ఉద్యోగాలు కూడా కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగుల మీద పని భారం, పడుతుంది .ఎక్కువ ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఉన్న బస్సుల్లో కూడా కెపాసిటీ, పరిమితికి మించి ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఊపిరాడని




పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. వెంటనే కొత్త బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఆదుకోవాలని ఆర్టీసీలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కె రాజన్న, గంగామణి, లక్ష్మి, కవిత, విజయ , వసంత, తైసిన్ , తదితరులు పాల్గొన్నారు.

## గుడిగండ్లలో బడిబాట ర్యాలీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో ఉన్నత,ప్రాథమిక పాఠశాలల




ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బడిఈడు కలిగిన బాలలనంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. బడికి వచ్చే పిల్లలకు ప్రభుత్వం ద్వారా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు ,రెండు జతల బట్టలు(స్కూల్ యూనిఫామ్)మధ్యాహ్న భోజనం తోపాటు మరెన్నో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని వివరించారు. పిల్లలు బడిలో పెద్దలు పనుల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురుపతయ్య, చంద్రశేఖర్,రియాజుద్దీన్,హిమబిందు,పార్వతి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాజపేయి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి):
బిజెపి అగ్రనేత దివంగత భారత మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజపేయి ఘాట్(విజయ్ ఘాట్)ను మంగళవారం మఖ్తల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు సందర్శించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారంతా దేశానికి వాజపేయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. విజయ్ ఘాట్ ను సందర్శించిన వారిలో బిజెపి మఖ్తల్ నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవరింటి నర్సింహారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు బాల్చెడ్ మల్లికార్జున్, గావినోళ్ళ బలరాం రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ పట్టణ అధ్యక్షుడు బాయికాడి రాజశేఖర్ రెడ్డి, గౌండ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం


బోథ్, జూన్11 (ప్రజాజ్యోతి):
బోథ్ మండలకేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు మీర్ ఇర్షద్ అలీ అనే యువకుడు మంగళవారం నాడు తన పుట్టినరోజు సందర్భంగా వేడుకకు దూరంగా దానికయ్యే ఖర్చుకు



బదులుగా ఇతరులకు సహాయం చేయాలని ఉద్దేశంతోబోథ్ పట్టణానికి చెందిన పోతా గౌడ్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. దీనితో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబానికి కష్టాలు మొదలయ్యాయి. అదే సమయంలో ఆయన భార్య అధిక ఉబకాయంతో బాధపడుతూ ఉండడం. అనారోగ్య మూలంగా కనీసం తన ఇంటి పనులనుకూడా చేసుకునే స్థాయిలో లేకపోవడం. వీటికి తోడ ఒకవైపుఆర్థిక సమస్యలు, పేదరికం ఎటు పాలు పోనీ స్థితిలో తన ఏడేండ్ల కూతురుని బడికి మానిపించి. తనకు ఇంటి పనిలో ఆసరాగా ఉంచుకోవడం చూసినా. వారి దయానియస్థితిని అర్థం చేసుకునివారికి నాలుగు వేల ఆర్థిక సహాయంతో పాటుగా ఇంటి పైకప్పుకు అవసరమైన ప్లాస్టిక్ టార్పినీలను మానవత్వంతో అందించి తన ఉదారతను చాటుకున్నాడు. దీనితో అక్కడ ప్రజలు ఆ యువకుడు యొక్క సహాయాన్ని కొనియాడారు.

## క్రిష్ణాలో మొసలి కలకలం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 11 (ప్రజా జ్యోతి):
మంగళవారం క్రిష్ణా మండలంలో మొసలి జనావాసాల్లోకి వచ్చి కలకలం రేపింది. నారాయణపేట జిల్లా క్రిష్ణా







మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఆవరణంలోకి మొసలి చేరడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు క్రిష్ణా మండల సమీపంలో ప్రవహిస్తున్న కృష్ణా నదిలో స్వల్పంగా వరద పెరగడంతో నదిలో నుండి జనవాసాలలోకి పోస్ట్ ఆఫీస్ ఆవరణంలోకి మొసలి చేరి కలకలం రేపింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ప్రజలు కలిసి చాకచక్యంగా ముసలిని వలలో బంధించి సమీప కృష్ణ నదిలో వదలడం జరిగింది.

## సామాన్యుడికి నాణ్యమైన విద్య అందని ద్రాక్షేనా..?!

బోథ్, జూన్11 (ప్రజాజ్యోతి):
భారతదేశంలో ప్రాచీన కాలం నుండి సాంప్రదాయక విద్య ప్రామాణిక విద్యా విధానాలు ఉండేవి. నాడు అడవులలో ఆశ్రమాలు ఏర్పాటు చేసుకొని తమ నివాస ప్రాంతాలుగా మలుచుకొని రుషులు గురువులు నివసించేవారు ఆనాడు ఉన్నత వర్గాల వారు ఆ గురువుల దగ్గర విద్యను అభ్యసించేవారు.అది గురుదక్షిణతో కూడిన విద్య ఇక్కడ ఉచితంగా కూడా చెప్పడం అనేటువంటిది జరిగేది. అంటే గురుకులం నుండి మొదలైన విద్య అనేక మార్పులకు లోనై నేడు ఆధునిక విద్యా విధానానికి దారితీసింది.

దేశానికి స్వాతంత్రయ అనంతరం. రాజ్యాంగంలో ఆరు ప్రాథమిక హక్కులు కల్పించబడ్డాయి. అందులో ఒకటి విద్య హక్కు ఇది 19 (1)%ూ% లో భాగంగా చేసుకుని భారత ప్రభుత్వం 2009లో 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి పిల్లడికి ఉచిత విద్యను అందించాలని ఆర్ టి ఈ (%ౕవ%)విద్యా హక్కు చట్టాన్ని చేయడమనే సంకల్పం చాలా గొప్పది. ఆచరణలోకి వచ్చేసరికి పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య ప్రతి విద్యార్థికి అందుతుంది అంటే ఆలోచించవలసిన అవసరం ఉన్నది. నేడు దేశంలో ప్రాథమిక మాధ్యమిక ఉన్నత స్థాయిలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన ఉపాధికి అవసరమైన విద్యను అందించవలసిన అవసరం ఉంది. నేటికీ గ్రామాల స్థాయిలో పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయుల కొరత మౌలిక వసతుల లేని ఆఖరుకు ఇలా అనేక రకాల అయినటువంటి. సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు నేటికీ వెనకంజలోనే ఉన్నాయి. పునాది ఎంత దృఢంగా ఉంటే భవనం అంతా ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది. అలానే పాఠశాల విద్య కూడా విద్యార్థి భవిష్యత్తుకు పునాది కావలసిన అవసరం ఉన్నది. మెరుగైన విద్య అనేది పాఠశాల స్థాయిలో అందితేనే ఆ విద్యార్థుల యొక్క మేధస్సు అనేది వికసిస్తుంది. అది వారి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఒక మార్గం అవుతుంది. దురదృష్టకర విషయం ఏమిటంటే నేడు విద్య ఒక వ్యాపార వస్తువు అయింది. అది కాసుల చుట్టూ పరిభ్రమిస్తుంది. ర్యాంకులు మార్కులు కొలమానమును చూస్తున్నది. సృజనాత్మక విద్యకు నేడు స్థానం లేదు. ప్రభుత్వ బడులకు ఉపాధ్యాయుల కొరత కొట్టొచ్చినట్లుగా కనపడుతున్నది. ఉపాధ్యాయుల కొరత వల్ల అనేక పాఠశాలల్లో



ఏకోపాధ్యాయ పాఠశాలలుగా రూపాంతరం చెంది ఒకే ఉపాధ్యాయుడు వివిధ రకాల సబ్జెక్టులను బోధించడం అనేది . ఆ విద్యార్థికి ఎంతవరకు న్యాయం జరుగుతుంది .అనేది ప్రభుత్వాలు ఆలోచించవలసిన అవసరం ఉంది. కోటానుకోట్ల బడ్జెట్లు ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల భారతదేశ%శీ% లక్షల కోట్ల బడ్జెట్లను ప్రవేశపెడుతున్న ప్రభుత్వాలు విద్యారంగంపై సరిపడా నిధులను అందించలేక చతికిల పడుతున్నాయి. అందుకే ఇది కాగితాలకే పరిమితమా! ఎన్నో గొప్ప సహజ వరులు పుష్కంగా ఉన్న భారతదేశంలో మానవ వనరులకు కూడా కొదవలేదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ఈ ప్రభుత్వాలు ఎందుకు తీర్చిదిద్దలేకపోతున్నాయి. ఇప్పటికీ ఒక ప్రశ్నకు సమాధానం లేని దాని గానే మిగిలిపోతున్నది. లోపం ఎక్కడుంది. విద్యారంగంపై ప్రభుత్వాలు కోట్లను ఖర్చు చేస్తున్నాయని చెప్పుకుంటున్న ఇంకా మౌలిక సదుపాయాల కల్పనలో నిధుల లేమితో ఇంకా పూర్తిస్థాయిలో విద్యపై ప్రభుత్వాలు నిధులను కేటాయించలేక అనేక రకాలుగా విద్యా వ్యవస్థ వెనుకబాటుకు కారకంగా ఉంటున్నాయి. నేడు నాణ్యమైన ప్రైవేటుకు ధీటుగా విద్య మధ్యతరగతి బడుగు జీవికి అందని ద్రాక్ష గానే మిగిలి పోతుందేమో. ఎంతో సమర్థవంతమైన ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు ఉన్నా ప్రభుత్వ పాఠశాలలో మెరికల లాంటి విద్యార్థులను ఎందుకు తయారు కాలేకపోతున్నారు. ప్రశ్నకు జవాబు లేదేమో! అన్నట్లుగా తయారయింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ సామర్థ్యం ఉన్న విద్యార్థులకు కొదవలేదు. ప్రోత్సహించే దాఖలాలు అగుపడటం లేవు. గ్రామాలలోని విద్యార్థులకు ప్రతిభ ఉన్న పూర్తిగా వారికి వనరులు అందుబాటులో లేక వెనుకబాటుకు గురవుతున్న సందర్భాలను మనం అనేకంగా చూస్తున్నాం. వారు మట్టిలోని మాణిక్యాలు వారి ప్రతిభ అనన్య సామాన్యం కానీదేశంలో సరస్వతి కటాక్షం దండిగా ఉన్న లక్ష్మీ కటాక్షం లేక అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యకు నోచుకోక కాలం వెలదీస్తున్న పరిస్థితులు అనేకం.అయినా దేశంలో నేటికీ ఒక మధ్య తరగతి బతుకు బడుగు జీవికి సాంకేతికపరమైన ఉన్నత విద్య అందాలంటే ఇతరుల సహాయం మీదఆధారపడవలిసిన పరిస్థితి. ఈ ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఎప్పుడైతే విద్యపై శ్రద్ధ వహించి అనుకున్నంతగా నిధులను సమకూర్చి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసి ప్రతి పేదవాడికి ఉన్నతరమైన ఒక నాణ్యమైన విద్యను అందించి ప్రోత్సహించినప్పుడు తప్పకుండా ఆ ప్రభుత్వాల అభివృద్ధి ఎంతో గొప్పగా ఉండటం కాకుండా ఆ దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందుతుంది. ఒత్తిడితో కూడిన విద్య విధానానికి అలవాటు పడిన విద్యార్థిలోకం నేటి ఈ పోటీ ప్రపంచంలో తట్టుకొని మన జాలగలదా. తరగతి గది గోడలకే పరిమితమైన విద్య ఇది మానసికానికి ప్రాముఖ్యతను ఇస్తుంది కానీ. సమాజపరమైన విద్యను అందించలేక పోతుంది. ఉపాధి కరువై రోడ్లమీద పట్టు పట్టాలను పట్టుకొని తిరుగుతున్న పరిస్థితికి కారణమైంది నేటి విద్య. సామాన్యుడికి తన బ్రతుకు మించి భారంగా తయారైంది నేటి విద్య సామాన్యుడి ఆశలు ఆకాశంలో కాళ్లు బురదలో. అలా తయారైంది మన వ్యవస్థ. సిరిసంపదల భారతదేశంలో సంపదకు కొదవలేదు. రత్నాలను రాశులుగా పోసి భారతదేశంలో మార్కెట్లో అమ్మేవారట ఎంతో ఊహకిందని విలువైన సంపదైనా ఒక నెమలి సింహాసనం కోహినూర్ వజ్రం. పరాయి వాడి పంచన చేరి ఈ దేశంలోని దేవాలయంలో ఉన్న సంపద దేశంలోని పేదవాడి బతుకులను మార్చడానికి ఉపయోగపడకాపాయే! అయినా దేవుడు కరుణించకపోయే. ఎప్పుడైతే ప్రభుత్వాలు ప్రతి పేద బిడ్డకు ఈ దేశంలో ఖరీదైన నాణ్యమైన ఉన్నత విద్యను అట్టడుగు స్థాయి లో ఉన్న వారికి ఉపాధికి అవసరమైన కోర్సులను అందించే సంక్షేమం తో కూడిన విద్యా ఫలాలను ప్రతి పిల్లవానికి అందుబాటులో సమకూర్చినప్పుడు అప్పుడు భారత దేశం ఎంతో గొప్పగా వెలిగిపోతుంది. సమాజంలో దాదాపుగా చిరుద్యోగులుగా జీవనోపాధిని చేసుకుంటూ కాలం వెల్లదిస్తున్నవారే ఆ క్రమంలో స్కూల్ ఫీజులని ఇంటి అద్దెలు కరెంటు బిల్లులు ఇంటి ఖర్చులు తన తలకు మించిన భారాన్ని మోస్తున్న ఒక చిరు ఉద్యోగి జీవితం ప్రత్యక్షంగా పరోక్షంగా నేటి సమాజంలో చూస్తున్నాము.

అటువంటి స్థాయిలో ఉన్న ఒక. బడుగు జీవి తన తాహతుకు మించి నేటి కార్పొరేట్ విద్యను తన సంతానానికి ఈ కష్టంతో అందించగలుగుతాడా! ఒక్కసారి మనం ఈ ప్రభుత్వాలు ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది.భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రణాళికలను అభివృద్ధికి బాటలను వేసి ఉపాధిని కల్పించే విద్యా వ్యవస్థను తయారు చేయాలని కోరుకుందాం.



వ్యాసకర్త:
శేక్ అలీ, ఎం.ఏ, బీఈడీ
జర్నలిస్టు,
ఆదిలాబాద్ జిల్లా

## అడ్డాకులలో 14న ఇసుక వేలం

దేవరకద్ర జూన్ 11 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల పరిధిలోని కందూరు గ్రామం స్టోన్ క్రషర్ దగ్గర ఇటీవల అనుమతులు లేకుండా డంపు చేసిన 12 ట్రాక్టర్ల ఇసుకను ఈ నెల 14వ తేదీ శుక్రవారం అడ్డాకుల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో 11 గంటలకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు అడ్డాకుల తహసిల్దార్ మదన్ మోహన్ గౌడ్ తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనేవారు 2 వేల రూపాయలు " సాండ్ మేనేజ్మెంట్ మహబూబ్ నగర్ " పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డి.డి కట్టి వేలంలో పాల్గొనాలని సూచించారు. డి.డి కట్టిన వారు 14వ తేదీన 11 గంటల లోపు అడ్డాకుల తహసిల్దార్ కార్యాలయంలో డీ.డీలను సమర్పించి వేలంలో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం వేలం కనీస పాట 18వేల 408 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, దీనికి అదనంగా పాట పాడి దక్కించుకున్న వారు పాడిన వేలం మొత్తానికి ఐదు శాతం జీ.ఎస్టీ కూడా చెల్లించాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 11:
గత ఎన్నికల్లో కుల గణన చేసి బిసి లకు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీని అమలు చేయాలని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ పేర్కొన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ.. గత ఎన్నికలకు ముందు ఆరు నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని, హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్న బీసీ కులాల గణన, చేపట్టకపోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడంవల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఈ దేశంలోనే ఓబీసీ అట్టడుగు వర్గాల కుల గణన చేపట్టి వారి జనాభా గనుగుణంగా రిజర్వేషన్లు కల్పిస్తామని. 50% శాతం సీలింగ్ విధానాన్నిఎత్తివేస్తామని చెప్పడం తోటే ఈ దేశంలో ఇండియా కూటమి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిందన్నారు గత రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించడం మూలంగా రాష్ట్రంలో బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేరోజులో సకలజనుల సర్వే నిర్వహించి సబండావర్గాల ప్రజల సంపూర్ణ సమాచారాన్ని, సేకరించిందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారం గడువు లోపల రాష్ట్రంలోని బీసీల జనాభా గణన సంపూర్ణంగా చేపట్టవచ్చు అని, ఆలస్యం చేయడం కేవలం రాజకీయ కారణమేనని, తక్షణమే ముఖ్యమంత్రి, బీసీ కులాల గ ణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని యెడల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్. జిల్లా యువసేన అధ్యక్షులు నేశ లక్ష్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు సదుర్ల తిరుపతయ్య. సుధాకర్ గౌడ్ రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్..పబ్బతి శ్రీనివాసులు. బీసీ సేన పట్టణ అధ్యక్షుడు కొట్ర శ్రీనివాసులు గంగోజి. చైతన్య. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూరాలకు స్వల్పంగా వరద

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రజా జ్యోతి): జూరాల ప్రాజెక్టు కు స్వల్పంగా వరద ప్రారంభం అయినట్లు అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న



వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్ ల నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం ఇన్ ఫ్లో 7,211 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 139 క్యూసెక్కులుగా ఉంది. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం దాదాపు 5 టీఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి బాలుడు మృతి

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) జూన్ 11:
జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండల కేంద్రంలో బాలుడు మృతిపై విషాదంచోటుచేసుకుంది. కళ్ళముందు ఆడుకుంటూ సంతోషంగా గంతులు వేస్తూన తన సంతోషం ఒక క్షణంలోనే ఆగిపోయింది,తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం బాలుడు రోడ్డు మీద ఆడుకుంటున్న సమయంలో అదే రోడ్డు మీద రెండు ఎద్దులు పోట్లాడుకుంటూ విద్యుత్ స్తంభాన్ని తగలగా ఆ స్తంభానికి ఉన్న ఎల్టి ఊడి కింద పడడంతో బాలుడుకి విద్యుత్ షాక్ తగిలి ప్రాణాలు కోల్పోయాడు,ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో చోటుచేసుకుంది. శ్రీనివాసులు,మద్దమ్మలకు ఇద్దరు కూతుర్లు,ఒక కుమారుడు వీరేశ్ కి (7)సం"ఉన్నావి.బాలుడు మృతి చెందడంతో కుటుంబమంతా కన్నీరు మున్నీరవుతున్నారు.



# ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించాలి

### గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

### మంజూరు అయిన సిసి, బిటి రోడ్ల పనులు పూర్తి చేయాలి

### రైతులకు ఇబ్బందులు గురి చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయి

### అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష

వనపర్తిజిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రజా జ్యోతి): ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపనగండ్ల, చిన్నంబావీ, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మంగళవారం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.

**గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి**

ముందుగా వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని తెలిపారు. పరిశుభ్రమైన తాగు నీటిని అన్ని కుటుంబాలకు సమానంగా అందించే విధంగా ఆర్.డబ్లు.ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రతులు పంపించి పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిదంగా వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించండి. అవసరమైన నిధులను అందిస్తాం. కలెక్టరేట్ నుండి పెట్రోల్, లూబ్రికెంట్, డ్రైవర్ ఖర్చులు భరిస్తామని సూచించారు. రేమద్దుల గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఆధీనంలో తీసుకొని వైద్య సేవలు అందించేందుకు మల్టి లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**కొరత ఉన్న సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలి**

జిల్లాలో మొత్తం విద్యార్థులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఖాళీలు ఎన్ని ఉన్నాయని విద్యా అధికారినీ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని




ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు 54,306 మంది విద్యార్థులు, 2026 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, 364 ఖాళీలు ఉన్నట్లు డి. ఈ. ఒ గోవిందరాజులు వివరాలు వెల్లడించారు. చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో కొరత ఉన్న సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దదగడ, పెద్ద మరూర్ లోని ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాల మొత్తం 4 పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో సైతం లేని విధంగా అన్ని వసతులు కల్పించాలని, వీటిని రెసిడెన్షియల్ పాటశాల మాదిరిగా ప్రత్యేక బోధన అందించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు సైతం అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోనీ అన్ని పాఠశాలలకు బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యం తో ఏర్పాటు కావాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేసి 15 రోజుల తర్వాత ఎక్కడా మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. పాఠశాలలను ప్రతిరోజూ పరిశుభ్రం చేయించే బాధ్యతను పంచాయతీ సెక్రటరీకి అప్పగించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పెద్ద సైజు చెత్తకుండీ ఏర్పాటు చేయాలని సూచించారు . ఉపాధి హామీ ద్వారా పనులు చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు జారీ చేసి పనిదినాలు పెంచాలని ఆదేశించారు. లేబర్ కాంపోనెంట్ పెంచి మెటీరియల్ కపోనెంట్ అధికంగా మంజూరు అయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**మంజూరు అయిన సిసి, బిటి రోడ్ల పనులు పూర్తి చేయాలి**

సీసీ రోడ్లు, బి.టి రోడ్లు మంజూరు అయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. టెండర్ అయి సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సి సెక్షన్ కింద నోటీసులు జారీ చేయాలని, ఇంకా టెండర్లు పిలువని వాటికి వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. పని పూర్తి చేసిన వాటికి వెంటనే మెజర్మెంట్ బుక్ పూర్తి చేసి ఎఫ్.టి. ఒ అప్లోడ్ చేయాలని సూచించారు. పాన్ గల్ నుండి కదిరేపాడ్ బి.టి రోడ్డు ను త్వరగా రెన్యువల్ చేయాలని అదేవిధంగా తుముకుంట పి. ఆర్ రోడ్డు, జడ్పి జటప్రోల్ వయా గోపలాపూర్ రోడ్డు ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమైన కుటుంబాలకు ఉపాధిహామీ పథకం కింద మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. కిందిస్థాయి ఉద్యోగులకు వాట్సప్ ద్వారా తగిన సమాచారం ఇవ్వాలని అధికారులను సూచించారు.

**రైతులకు ఇబ్బందులు గురి చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయి**

విద్యుత్ శాఖ ద్వారా రైతులకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు కఠినంగా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కనెక్షన్ల కు దరఖాస్తు చేసుకున్నారు, వాటి పురోగతి ఎంటి అని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ ఎస్.. ఈ లేకపోవడంతో విద్యుత్ సమస్యల పైన మూడు మండలాల నుండి వచ్చిన 24 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై పూర్తిస్థాయి నివేదికను వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు. విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను వినడం లేదని పెడచెవిన పెడుతున్నారని వచ్చిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించారు. ప్రజలు తమ సమస్యలను ఏ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను ఇచ్చిన అధికారులు వినాలని వాటిని పరిష్కరించేందుకు అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. పట్టించుకోకుంటే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు.

**మంచి నీరు అందించక పోతే ఉపేక్షించేది లేదు**

మిషన్ భగీరథ నిర్వహణ లోపం వల్ల శుభ్రమైన నీరు రావడం లేదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని మంత్రి అన్నారు. గోపాల్ దీన్నే రిజర్వాయర్ నుండి వీపనగండ్ల, పాన్ గల్, చిన్నంభావి మండలాలకు వచ్చే మిషన్ భగీరథ నీరు పచ్చగా వస్తున్నాయని, నిర్వహణ లోపం ఎక్కడుందని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ప్రశ్నించారు. రేపటి నుండి జిల్లాలో పరిశుభ్రమైన నీరు రాకుంటే మాత్రం చర్యలు తీసుకోడానికి వెనుకాడమని హెచ్చరించారు.

**నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు గుర్తిస్తే అధికారులకు ఫిర్యాదులు చేయాలి**

జిల్లాలో విత్తనాలు, ఎరువుల నిల్వల పై వివరాలు అడిగితెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులను కొరత లేదని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అముతున్నట్లు రైతులు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదులు చేయాలని సూచించారు.

**పిర్యాదు పట్ల నిర్లక్ష్యం ఎందుకు?**

2022 సంవత్సరంలో పాన్ గల్ మండలంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తెగిపోవడం వల్ల ఒక రైతుకు చెందిన 45 మామిడి చెట్లు వేళ్ళతో సహా కొట్టుకుపోయిందని ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూసుకోవాలని, వెంటనే పంట నష్టం అంచనా వేసి పంపించాలని ఆదేశించారు.

**అడ్డంకుల పై సమగ్ర నివేదిక వారం రోజుల్లో ఇవ్వాలి..**

భీమ, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని ప్రశ్నించారు. 700 ఎకరాలకు అవార్డు పాస్ చేయాల్సి ఉందని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ సమాధానం ఇచ్చారు. భూసేకరణ కు సంబంధించి మొత్తం ఎంత మంది రైతులు, ఎన్ని ఎకరాలు వాటి సర్వే నెంబర్ తో సహా అవార్డు పాస్ చేసేందుకు ఉన్న అడ్డంకుల పై సమగ్ర నివేదిక వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. చిన్నంబావి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు, చెల్లంపాడు గ్రామంలో 700 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఉన్న సమస్యల పూర్తి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల భూ సమస్యలు ఫిర్యాదుల పై ఫిర్యాదు వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో లక్కిడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక పూర్తి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్11 : బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు నిబంధనల ప్రకారం లక్కి






డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.మంగళవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో నిర్దేశించిన ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరేందుకు 57 సీట్లు (నాన్ రెసిడెన్షియల్),ఐదో తరగతిలో చేరేందుకు 59 సీట్లు (రెసిడెన్షియల్)కేటాయించగా మొత్తం 833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.వీరిలో 33%రిజర్వేషన్లు బాలికలకు కేటాయించగా,మిగిలిన సీట్లను జనరల్ కోటాలో లక్కిడిప్ తీసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆయా తరగతిలో రిజర్వేషన్లు ఉన్న బాలికలు, జనరల్ కోటాలో పది మంది చొప్పున అదనంగా వెయిటింగ్ లిస్టులో ఉంచేందుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరకుంటే ప్రాధాన్య క్రమంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయిస్తామని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారిని శ్వేతా ప్రియదర్శిని తెలిపారు.ఎంపికైన విద్యార్థులు ఈనెల 12న తమ ధృవపత్రాలను తీసుకొని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో యస్.సి కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రితో మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ భేటీ

### జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘ చర్చ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 11:
జోగులాంబ గద్వాల జిల్లా లోని రెండు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి అంశాలపై,గద్వాల జిల్లా కి ఇన్చార్జిగా ఉన్నటువంటి మంత్రి దామోదర రాజనర్సింహతో. మంగళవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ ఎస్ ఏ, సంపత్ కుమార్



మరియు గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య సుదీర్ఘ చర్చ జరిపారు.అలంపూర్ నియోజకవర్గంలోని రిజర్వాయర్లు,వంద పడకల ఆసుపత్రి లో సిబ్బంది,జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ,పబ్లిక్ హెల్త్ సెంటర్లు వంటి అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి జిల్లాల్లో పెండింగ్ లో ఉన్నటువంటి పనులను త్వరలోనే అభివృద్ధి చేసే దిశగా చర్చించారు.అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ప్రభుత్వ సహకారంతో మీ జిల్లాకు నిధులను కేటాయించి వీలైనంత త్వరగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తానని జిల్లా అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని చెప్పడంతో. మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య.

## ఫుడ్ సేఫ్టీ అధికారుల ముప్పేట దాడులు

### నాణ్యత ప్రమాణాలు లోపిస్తే చర్యలు తప్పవు

### లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి: ఫుడ్ ఇన్స్పెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి )జూన్ 11:
నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం లోని పట్టణ కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో పలు హోటళ్లపై ముప్పట దాడులు నిర్వహించిన సంఘటన మంగళవారం



చోటుచేసుకుంది. పట్టణంలోని అమృతపాణి మండి బిర్యాని తో పాటు హోటల్ పరివార్ నేషనల్ హోటల్ బటర్ఫ్లై రెస్టారెంట్ తో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై ఉమ్మడి జిల్లా స్థాయి అధికారి మనోజ్ సందర్శించి పలు హోటళ్లలో చికెన్ రైస్ ఆట పలు రకాల వంట పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం పలు హోటల్లో నిర్వహిస్తున్న అధికారుల వద్ద ఫుడ్ సేఫ్టీ పర్మిషన్ దస్త్రాలు ఉన్నాయా లేదా ఉంటే దసరాల గడువు ఉందా లేదా అనే కోణంలో పరిశీలించి కొన్ని హోటల్లో యజమానుల వద్ద, ఎలాంటి లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న



అధికారులకు లైసెన్స్ తీసుకొని నాణ్యత ప్రమాణాలతో కూడిన.. వంట పదార్థాలు చేయాలని హోటల్ యజమానులకు ఆదేశించారు. హోటల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. అనుమానాలు ఉన్న హోటల్లో చికెన్ ముక్కలతో పాటు దాల్, ఆట, రైస్ పదార్థాలను శాంపిల్ గా సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. హైదరాబాద్ ధోని ఫుడ్ సేఫ్టీ సమస్త కు తరలించి దాంట్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట సిబ్బందితోపాటు హోటల్ యజమానులు తదితరులు ఉన్నారు

## జమ్ములమ్మ దేవత దర్శనం చేసుకున్న మాజీమంత్రి నిరంజన్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రజా జ్యోతి): మృగశిరకార్తె సందర్భంగా జమ్ములమ్మ దేవతను మంగళవారం మాజీమంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం గతములో రూ. 5లక్షలు మంజూరు చేశామ,ని నా శక్తిమేరకు ఈ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.అక్కడ వచ్చిన భక్తులను ఆయన ఆప్యాయంగా పలకరించి అక్కడి సౌకర్యాలు గూర్చి అడిగితెలుసుకున్నారు.నిరంజన్ రెడ్డి గారి వెంట గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్, రమేష్ గౌడ్,విజయ్ కుమార్, జాత్రు నాయక్,ఉంగ్లమ్. తిరుమల్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి,మురళీ సాగర్ ,సూర్యావంశం.గిరి,స్థానిక నాయకులు యుగంధర్ రెడ్డి,చెన్నారెడ్డి,రంగన్న,రాములు, ఉందేకోటి. అంజి, ప్యాటతిరుపతయ్య,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

### కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రజా జ్యోతి)::
పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రేపటి పాఠశాలల పునఃప్రారంభం ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐటీడీఏ ఉద్యానవన శాఖ ఉన్నట్టా లేనట్టా?

## ఉద్యానవన శాఖలో అధికారులు లేరు

## బదిలీ అయిన అధికారుల స్థానంలో కొత్త అధికారులను ఏడాదిన్నరగా నియమించలేదు

## వృధాగా పడి ఉన్న ఏటూర్ నాగారం ఉద్యానవన నర్సరీ.

ఏటూరు నాగారం, జూన్ 11 (ప్రజా జ్యోతి)

సమగ్ర గిరిజన అభివృద్ధి కోసం ఏటురునాగారంలో ఐటీడీఏను 35 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐటీడీఏ లో ఉన్న వివిధ శాఖలలో ఉద్యానవన శాఖ ఒకటి. ఈ శాఖ పరిధిలో ఏటూరునాగారంలో ఎక్కెలలో ఒకటి రామన్నగూడెం రోడ్డులో మరొకటి ఉద్యానవన నర్సరీలు ఉన్నాయి. వీటిని పట్టించుకునే అధికారులు ప్రస్తుతం ఐటీడీఏలో లేరు. ఐటిడిఏ పిఓ నే ప్రస్తుతం ఈ శాఖను పర్యవేక్షణ చేస్తున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని రామన్నగూడెం రోడ్డులో ఉన్న నర్సరీ దాదాపు 15 ఏళ్లుగా నిరుపయోగంగా మారింది. ఇక్కడ ఇలాంటి కార్యకలాపాలు ఐటిడిఏ తరఫున జరగడం లేదు. అందువల్ల ఈ ఉద్యానవన శాఖ స్థలాన్ని అసాంఘిక శక్తులు తమ అవసరాల కోసం వాడుకుంటున్నాయి. మందుబాబులు విందులు చేసుకోవడానికి అడ్డాగా మారిపోయింది. కొందరైతే పేకాట కూడా ఆడిన సందర్భాలు ఉన్నాయి. మూడేళ్ల క్రితం పిహెచ్ఓ గా సంజీవరావు ఉన్నప్పుడు ఈ ఉద్యమం నర్సరీ చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షించారు కానీ ప్రస్తుతం మళ్ళీ ఆక్రమణలో పాలు అవుతోంది అయినప్పటికీ ఐటిడి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఈ నర్సరీని బాగు చేయ డానికి ఆదాయ వనరుగా మార్చడానికి ఎలాంటి కార్యాచరణ చూపించడం లేదు.




ఇక ఎక్కెలలోని ఐటీడీఏ నర్సరీ కూడా ఇదే పరిస్థితిలో ఉంది. కాకపోతే గత పిఓ అంకిత్ ఐఏఎస్ తన హయాంలో ఇక్కడ ఆయిల్ ఫామ్ మొక్కలను నాటడం జరిగింది. తర్వాత ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు గతంలో ఇక్కడ పండించిన మామిడికాయల ద్వారా ఆదాయం పొందిన సందర్భాలు ఉన్నాయి. దాదాపు 20 ఏళ్ల క్రితం ఇక్కడ మల్లెపూలు గులాబీ పూలు లాంటి వాటిని కూడా పెంచి ఆదాయం సంపాదించారు.కానీ ప్రస్తుతం నిర్వహణ భారంగా మారింది అలాగే బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించడం లేదు.ఆదాయం లేదు.కనుక నిధులను కూడా కేటాయించడంలో పిఓలు సుముఖంగా లేరు.ప్రభుత్వం కూడా ఉద్యోగం శాఖ పెద్ద పీట వేయడం లేదు అందువల్ల ఉద్యానవన శాఖ స్థలాలు కూడా నిరుపయోగంగా మారాయి. కేవలం ఫెన్సింగ్ వేసి గేట్లు తాళం వేసి ఉంచుతున్నారు. దాదాపు ఏడాదిన్నర క్రితం ఇక్కడ ఉన్న ఇద్దరు అధికారులను హైదరాబాద్ కు బదిలీ చేశారు. తర్వాత ఇప్పటివరకు ఆ శాఖకు అధికారులు నియమించడం జరగలేదు.అందువల్ల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదు. ఈ శాఖ కింద ఉన్న ఉద్యానవన సిబ్బంది ప్రస్తుతం ఐటిడీలోని వేరే పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఎక్కెల నర్సరీలో రైతుల శిక్షణ కేంద్రం కూడా ఉండేది. ఒకప్పుడు ఇక్కడ రైతులకు ఉద్యానవన పంటల శిక్షణ కార్యక్రమాలను ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించే వారు.కానీ తర్వాత కార్యక్రమంలో నిధుల దుర్వినియోగం జరగడంతో సదరు కార్యక్రమాలను దాదాపు 15 ఏళ్ల నుంచి కొనసాగించడం లేదు. ప్రస్తుతం ఈ శాఖకు అధికారులను ప్రభుత్వం ఎవరిని నియమించకపోవడంతో గిరిజను లకు ఈ శాఖ ద్వారా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఐటీడీఏ పరిధిలోని ఉద్యానవనాలను మళ్లీ అధికారులను సిబ్బంది నియమించి వాటి ద్వారా గిరిజన రైతులకు ఉపాధి కల్పించేలా సరైన కార్యచరణ రూపొందించేలా చర్య లు తీసుకోవాలని కోరుతు న్నారు. ఖాళీగా ఉన్న హార్టికల్చర్ నర్స రీలను కళకళలాడేలా చేయాల్సిన బాధ్యత ఐటిడిఏ పైనే ఉంది.

# ఇసుక క్వారీని పరిశీలించిన అదనపు కలెక్టర్

ఏటూరు నాగారం, జూన్ 11 (ప్రజా జ్యోతి) ఏటురునాగారం మండలంలోని మానసపల్లి లో నిర్వహిస్తున్న పట్టా భూముల ఇసుక క్వారీ ని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి మంగళవారం పరిశీలించారు. ఈ ఇసుక క్వారీకి ప్రభుత్వం అనుమతించిన పరిధిలోనే తవ్వకాలను చేపడుతున్నారా లేదా అనే విషయాన్ని ఆయన స్వయంగా



పరిశీలించారు.నిబంధన విరుద్ధంగా ఇసుక తవ్వకాలను చేపట్టవద్దని కాంట్రాక్టర్కు సూచించారు. పరిమితికి మించి ఇసుకను రవాణా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఏటూర్ నాగారం తహసిల్దార్ జగదీశ్వర్, టిఎస్ఎండిసి అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

## హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్

కేసముద్రం, జూన్ 11(ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిభంధనలు పాటించకుండా సామాన్య.నిరుపేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పుట్టగొడుగుల్లా వెలసిన ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు.మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల పరిధిలో మరియు జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సాధారణ. మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నర్సరీ నుండి మొదలుకొని పదవతరగతి వరకు నాణ్యత గలా విద్యను అందిస్తామని చెప్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రం లో ఒక ప్రముఖ విద్యాసంస్థ నర్సరీ విద్యార్థుల కు 17,500 రూపాయలు మొదలుకొని



పదవతరగతి వారికి 85,000 రూపాయలు అని బాహాటంగానే ఫీజుల ధరలు చూపే బోర్డులను ప్రదర్శిస్తున్నారని అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో జాయిన్ అయిన క్రమం నుండి విద్యాసంవత్సరం ముగిసే వరకు ఇంకా లెక్కలేనన్ని ఫీజులు వసూళ్లకు పాల్పడుతూ ఒకవేళ ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు చిన్న చూపు చూడడంపరీక్షలకు హాజరుకానివ్వకపోడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.ఇప్పటికయినా తల్లిదండ్రులు మేల్కొని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమ్మ ఆదర్శ పథకం ధ్వారా నాణ్యమైన విద్య ను అందించాలనే ప్రణాళికతో ముందుకు పోతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదువుకోవడానికి సహకరించాలని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రయివేటు విద్యాసంస్థలల్లో చదివే జర్నలిస్టు ల పిల్లలకు రాయితీతో కూడిన ఫీజులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రయివేటు విద్యాసంస్థల ఆర్థిక దోపిడీని అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.

రాయపర్తి మండలం జూన్ 11 ప్రజా జ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రంగు కుమార్ తండ్రి రంగు సాయులు మంగళవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,పార్టీ నాయకులుగుగులోత్ చందు నాయక్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు విజయం సందర్భంగా ఎల్లమ్మ గుడి దగ్గర నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టడం జరిగింది

రఘునాథపల్లి, జూన్ 11( ప్రజాజ్యోతి) జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా ఉమ్మడి వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సంస్కృతి విభాగ అధ్యక్షులు ఎస్కే రాజు రఘునాథపల్లి మండలం నుండి రాజమండ్రి వరకు సైకిల్ యాత్ర చేపట్టడం జరిగింది సైకిల్ యాత్ర విజయంతో పాటు నారా చంద్రబాబునాయుడు విజయయం సందర్భంగా రఘునాథపల్లి మండలం ఎల్లమ్మ గుడి లో 101- నూట ఒక కొబ్బరికాయలు కొట్టడం జరిగినది కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు ఎట్లా మల్లేష్ ఉమగౌనినరసయ్య, ఎండి జహంగీర్ జిల్లా నాయకులు, రామగుండం దశరథ, గండికోట యాదగిరి, మాల మల్లేశం, మరాఠీ వీరస్వామి మండల నాయకులు తెలుగుదేశం పార్టీ అభిమానులు మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొంగరి నరసింగరావు ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది



# అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

## ప్రమాదశాత్తు దగ్ధమైన హాస్పిటల్, మెడికల్ షాప్ యాజమాన్లను ప్రభుత్వం ఆదుకోవాలి

కేసముద్రం, జూన్ 11(ప్రజా జ్యోతి): కేసముద్రం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మండలమని అన్నారు. మండల కేంద్రంలో జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యవసాయ మార్కెట్ ఉన్నందున దానికి అనుసంధానంగా రైస్ మిల్లులు, ట్రేడింగ్ కంపెనీలు, మిల్లులు, బట్టల షాపులు, కిరాణం, ఎరువుల దుకాణాలతోపాటు వివిధ రకాల షాపులు ఉన్నాయని, ఇట్టి షాప్ లను నమ్ముకొని వేలాదిమంది జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. మండలంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వలన గతంలో, ప్రస్తుతం అనేక అగ్ని ప్రమాదాలు జరిగాయని దీని ద్వారా లక్షలాది రూపాయల నష్టం వాటిలిందన్నారు. గతంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం స్థల పరిశీలన సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు చేపట్టి స్థలాన్ని గుర్తించినప్పటికీ నేటికీ నిర్మాణం కాకపోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రగల్భాలు పలికింది తప్ప ఒక్క అడుగు కూడా ముందుకేసి నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా ప్రజా అవసరాల నిమిత్తం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మొన్న వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న హాస్పిటల్, మెడికల్ షాప్ అగ్ని ప్రమాదానికి గురైనందున బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన ఏస్.అర్.అర్. అధినేత పరుపాటి.

రాయపర్తి మండలం జూన్ 11 ప్రజా జ్యోతి.

రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందినటువంటి గద్దల ఉపేందర్ కూలి పని చేసి జీవనం సాగిస్తుండగా అకాల మరణం చెందడంతో అతని భార్య ఇద్దరు కుమారులు కుమార్తె రోడ్డున పడ్డారు. ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ సురేంద్ర నాయక్ ఎస్.ఆర్.ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎస్ఆర్ఆర్ అధినేత ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేయవలసిందిగా, తెలంగాణ రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గద్దల ఉపేందర్ ఇంటికి వెళ్లి అతని భార్యకు నిత్యవసర సరుకులు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఈ కార్యక్రమంలో సన్నూరు ఎంపీటీసీ



గోవింద నాయక్, ఉప సర్పంచ్ మంద సునీత, చెర్రీపల్లి శ్రీనివాస్, చెరుపల్లి శీను, సారయ్య, గీత, చెరుపెల్లి బిక్షం, గద్దల సమ్మయ్య, గద్దల యాకయ్య, గద్దల సుధాకర్ , సంకినేని సమ్మయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కత్తుల కట్టయ్య కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శ

పర్వతగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తుల కట్టయ్య ఇటీవలే పరమంపదించగా వారి కుమారులు కత్తుల వెంకన్న, శ్రీశైలం, శివకుమార్ మరియు



వారి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న , మండల మాజీ అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న ,జిల్లా నాయకులు ఎర్రబోయిన సాంబరాజు , నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యదర్శి కత్తుల శ్రీనివాస్,మండల నాయకులు ధోనికి అశోక్, ధోనికి దూడయ్య తదితరులుతదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

పర్వతగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) మండలంలోని దౌలత్ నగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బర్ల బాబు (రబ్బానీ) పరమంపదించగా వారి కుటుంబ సభ్యులకు



వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశానుసారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న , మండల మాజీ అధ్యక్షులు అబ్రపురి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న ,జిల్లా నాయకులు ఎర్రబోయిన సాంబరాజు , నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యదర్శి కత్తుల శ్రీనివాస్,మండల నాయకులు ధోనికి అశోక్, ధోనికి కొమురయ్య, ధోనికి దూడయ్య,బర్ల వెంకన్న(మాజీ వార్డ్ సభ్యులు),గ్రామ నాయకులు బర్ల యాకయ్య, ఐలపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలకు

## జడ్పీహెచ్ఎస్ గోపనపల్లి విద్యార్థుల ఎంపిక

పర్వతగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) మండలంలోని జడ్పీహెచ్ఎస్ గోపనపల్లి పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలకు ఎంపికైన సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, మండల నోడల్ అధికారి లింగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మహ్మద్ అబ్దుల్, గఫార్, నాసం శ్రీనివాస్, సదానందం , వాసవి ,ఎల్ శ్రీధర్, ఎండి ఫరీద్, నూతనంగా బదిలీపై గోపనపల్లి పాఠశాలకు వచ్చిన ఉ



పాధ్యాయులు పురుషోత్తం రావు, నాగేశ్వర చారి, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి మాట్లాడుతూ ఈ పాఠశాల ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడమే కాక ఐదుగురు విద్యార్థులు రెసిడెన్షియల్ కళాశాలకు ఎంపికవడం చాలా సంతోషదాయకమని ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు. ఎంపికైన ఐదుగురు విద్యార్థులు బి స్నేహ, ఎ రక్షిత, ఎ శ్రీజ, పి అక్షిత,కె ఆకాశ్ లను లింగారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# కేసముద్రం స్టేషన్ హైస్కూల్ బడిబాట

కేసముద్రం, జూన్ 11(ప్రజా జ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ బాధిబాటలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కేసముద్రం స్టేషన్ మరియు అమీనాపురం లలో తిరగడం జరిగింది. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి అంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థుల లో అన్ని రంగాలలో ప్రతిభ ఉంటుందని కావున మన ఊరు బడి అయిన మన ప్రభుత్వ బడిలో చేర్పించి వారి సర్వతోభివృద్ధికి బాటలు వేయాలని ప్రధానోపాధ్యాయులు బి రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, సదయ్య, సురేష్, చందర్, భద్రాసింగ్, లక్ష్మి కుమారి, శ్రీవిద్య, సత్యనారాయణ, జుబేర్ అలీ లు పాల్గొన్నారు.



# కట్టను తొలగించాలి

తుంగతుర్తి జూన్ 11(ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని కర్వీరాల గ్రామ శివారులో కరివిరాల చెరువు ప్రవాహానికి అడ్డుగా వేయబడిన కట్టను తొలగించాలని ఎస్సారెస్పీ ఈ ఈ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కర్వీరాల గ్రామ శివారులో వేయబడిన కట్టను పరిశీలించి



మాట్లాడారు. చెరువు ప్రవాహానికి అడ్డుగా కట్టవేసిన వెలుగు సునీల్ ను ఈ కట్ట 20 మీటర్ల వరకు తొలగించాలని అన్నారు. చెరువు నీటి ప్రవాహానికి అడ్డుగా కట్ట ఉన్నందున పై నా ఉన్న పంట పొలాలు మునిగె అవకాశం ఉన్నది కాబట్టి ఈ కట్టను 20 మీటర్ల వరకు తొలగించి అడుగు బాగా నుండి కాంక్రీటు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ నవీన్ కుమార్ ,ఏ ఈ శ్రీకాంత్ ,,ఆర్ ఐ మహమ్మద్ అలీ ,రైతులు అమరేందర్ రెడ్డి ,సునీల్, వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుడు కూనూరు సుదర్శన్ గౌడ్ అంత్యక్రియలు పాల్గొన్న బిజెపి నాయకులు.

రామన్నపేట జూన్11 ప్రజా జ్యోతి.

రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కునూరు సుదర్శన్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి మాజీ ఎంపిటీసీ, సింగిల్ విండో డైరెక్టర్ కన్నేకంటి వెంకటేశ్వరాచారి నేతృత్వంలో అంత్యక్రియలు పాల్గొని



పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మృతుడి కుటుంబానికి రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి విషయాన్ని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలియజేయగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. సుదర్శన్ పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన చురుకుగా పాల్గొనేవారు వీరి మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య ,కొడాలి వెంకటేష్, సుర్వి హరిబాబు గౌడ్ ,గుండాల అంజయ్య గౌడ్, నకిరేకంటి సుదర్శన్ ,ఏలూరి రవి, రాజన్న, రమేష్, చంద్రగిరి ,వెంకటేష్ ,కర్నాటి నరేష్ ,నేత రాపోలు రమేష్, రచ్చ ఆనంద్ ,మధ్యపురి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తల కొరివి పెట్టిన తనీయురాలు..

రామన్నపేట జూన్ 11 ప్రజా జ్యోతి.

రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అయినటువంటి కునూరు సుదర్శన్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు ఆయన మృతితో కుటుంబం లో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి కుమారులు లేనందున కుమార్తె అయిన భాగ్య తండ్రికి తల కోరివి పెట్టడంతో పలువురు కంటతడి పెట్టారు ఈ సందర్భంగా భోగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ 10,000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. బిజెపి గ్రామ శాఖ నుండి 10,000 రూపాయల ఆర్థిక సహాయం



అందించారు. కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ 10,000వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. గోశిక వెంకటేశ్వర్లు 5000 రూపాయ. ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్ఎస్ఎస్ నుండి 5000 ఆర్థిక సాయం. కన్నె కంటి వెంకటేశ్వర్లు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ప్రతి ఒక్కరూ.ఏది ఏమైనా సుదర్శన్ గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేవాడు ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా కంటతడ పెట్టించారు ఈ సందర్భంగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పది జీపీఏ సాధించిన ఇరాపురి అక్షరకు వందేమాతరం ప్రతిభా పురస్కారం

మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజా జ్యోతి ): ఇటీవల విడుదలైన పది ఫలితాలలో 10 జిపిఏ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఇరాపురి అక్షరను వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు ప్రతిభా పురస్కారమిచ్చి, సత్కరించారని ప్రధానోపాధ్యాయురాలు ఎన్. విజయ కుమారి మంగళవారం తెలిపారు.వందేమాతరం ఫౌండేషన్ వారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలు ఇచ్చి సత్కరిస్తుందని, దానిలో భాగంగా మిర్యాలగూడలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ విద్యార్థిని ఇరాపురి అక్షర పది జీపీఏ సాధించడంతో సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో అక్షరను సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ లు అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వినియోగించుకుని, విద్యలో ప్రతిభ చాటాలని కోరారు.

# ఇంతకీ గుట్కా పై నిషేధం ఉన్నట్లా? లేనట్లా?

## ప్రభుత్వం నిషేధాజ్ఞలు ఇచ్చింది అంటున్న అధికారులు....జులై8 వరకు సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ ఉందంటున్న వ్యాపారులు..! కేసు పెడితే మేము చూసుకుంటామని కంపెనీలు భరోసా ఇస్తున్నాయంటూ మభ్య పెడుతూ బహిరంగంగా విక్రయాలు...!! ఇంతవరకు చర్యలకు ఉపక్రమించని అధికారులు...!!!

మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజా జ్యోతి ): తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సాక్షాత్తు ముఖ్యమంత్రి వాటిపై నిషేధాజ్ఞలు ఇస్తూ జిఓ జారీ చేశారు... క్షేత్రస్థాయిలో వాటిపై ప్రచారం...అధికారుల కట్టడి లేకపోవడంతో...గుట్కా విక్రయాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి... ప్రసార మాధ్యమాలలో పాన్ మసాలాల పై స్టార్ హీరోలతో ప్రకటనలు యధావిధిగా కొనసాగుతున్నాయి.పైగా తమ వద్ద జులై 8 వ తారీకు వరకు సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ఉందంటూ... ఎవరైనా అధికారులు పట్టుకున్నా, కేసులు పెట్టినా తాము చూసుకుంటామని కంపెనీలు భరోసా ఇస్తున్నాయని ధైర్యంగా గుట్కా హోల్ సేల్ వ్యాపారులు చిరు వ్యాపారులకు భరోసా ఇస్తూ..నియోజకవర్గం అంతా విస్తృతంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు.... ప్రభుత్వం జీవో ఇచ్చి పక్షం రోజులు గడిచినా ఇటు ఫుడ్ సేఫ్టీ అధికారులు గానీ... అటు పోలీసులు కానీ ఎక్కడా చర్యలు చేపట్టిన దాఖలాలు లేకపోవడంతో ఇంతకీ గుట్కాలపై నిషేధం ఉన్నట్లా...? లేనట్లా...? అనే అయోమయంలో ప్రజలు ఉన్నారు. నిషేధం సాకు చూపి ఇదే అదునుగా... రేట్లు పెంచేసి హోల్ సేల్ వ్యాపారులు జేబులు నింపుకునే పనిలో పడ్డారు.సకల నేరాలకు... సమాజ విచ్ఛిన్నానికి కారణమైన మాదకద్రవ్యాలను, గుట్కాను సంవత్సరం పాటు నిషేధిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గత నెల 24వ తారీఖున అధికారులు జీవో విడుదల చేశారు. మిర్యాలగూడ కేంద్రంగా పెద్ద ఎత్తున గుట్కాలు సరఫరా చేసే హోల్ సేల్ డీలర్లు చాలామంది ఉన్నారు. ముఖ్యంగా డివిజన్లో అనేక పరిశ్రమలు ఉండటంతో పాటు అందులో వేలాది సంఖ్యలో జార౦డ్,ఒరిస్సా,బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వలస కార్మికులు పనిచేస్తూ ఉన్నారు. వారిలో ఎక్కువ సంఖ్యలో గుట్కా, ఖైనీలు వినియోగించే వారే ఉండటం వ్యాపారులకు కలిసివచ్చే అంశంగా మారింది. సినిమాలు పాశ్చాత్య ధోరణి తో మైనర్లు, యువకులు కూడా గుట్కా, ఖైనీలకు బానిసలుగా మారడంతో ఈ వ్యాపారం మూడు బస్తాలు... ఆరు బోరాల చందంగా మారింది. తక్కువ సమయంలో



ఎక్కువ లాభాలు వస్తున్నడంతో ఈ దందాను విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ సరైన ప్రచారం, అధికారుల కట్టడి లేకపోవడంతో గుట్కా వ్యాపారులు తగ్గేదేలే అంటూ వ్యాపారం ఎదేచ్ఛగా కొనసాగిస్తూనే ఉన్నారు. ఉన్న సరుకును అమ్ముకుంటామంటూ, ఈనెల 5వ తారీఖు వరకు సమయం ఇవ్వాలంటూ డివిజన్ అధికారుల వద్ద అనువుగా మాట్లాడిన వ్యాపారులు, బయట మాత్రం తమకు జులై వరకు సుప్రీంకోర్టు జీవో ఉందంటూ, చుట్టుపక్కల రాష్ట్రాలలో నిషేధం లేదు కాబట్టి దాన్ని సాకుగా చూపి తిరిగి సుప్రీంకోర్టు నుండి జీవో తెస్తామంటూ చిరు వ్యాపారులను మభ్యపెడుతూ సరుకును అంటగడుతున్నారు. పైగా ప్రసారమాధ్యమాల్లో పాన్ మసాలాలపై బాలీవుడ్, టాలీవుడ్ స్టార్ హీరోలతో ప్రకటనలు ఇస్తున్నారు, ప్రభుత్వానికి పన్ను చెల్లించే జీఎస్టీ బిల్లులు ఉన్నాయని, ఒకవేళ అధికారులు ఎవరైనా పట్టుకుంటే కోర్టులో తాము చూసుకుంటామని, మీ సరుకు ఎక్కడికి పోదు అంటూ భరోసా ఇస్తూ మరీ విచ్చలవిడిగా గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.దీనికి తోడు డివిజన్ వ్యాప్తంగా ఎక్కడా ఆహార భద్రతాధికారులు గాని, పోలీసులు కానీ తనిఖీలు చేసి చర్యలు చేపట్టిన దాఖలాలు లేకపోవడం, విచ్చలవిడిగా మారుమూల ప్రాంతాల్లో సైతం గుట్కా, ఖైనీ దండలు వేలాడుతూ కనిపిస్తుండటంతో ఇక్కడ గుట్కా నిషేధం ఉందా, లేదా అనే అయోమయ పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు గుట్కా నిషేధం పై ప్రచారం, చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్పీ ఆదేశించారు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు లా అండ్ ఆర్డర్ అమల్లో ఇక తగ్గేదేలే

## గంజాయి, గుట్కా దందా పై ఉక్కుపాదం మోపుతాం... గ్యాంగ్ వార్ లకు పాల్పడితే రౌడీషీట్ తెరుస్తాం...!! రోడ్డు నిబంధనలను అతిక్రమించినా.... మహిళలను వేధించిన కఠిన చర్యలు తప్పవు హెచ్చరించిన మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజా జ్యోతి ):

ఎన్నికల కోడ్, విధులు ముగిసాయి....ఇక లా అండ్ ఆర్డర్ కట్టుదిట్టంగా అమలు చేయాలంటూ జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశించారు.... ఆ విషయంలో తన జోక్యం ఉండబోదంటూ... శాంతి భద్రతల పర్యవేక్షణలో తన సహకారం ఉంటుందంటూ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ )భరోసా ఇచ్చారు... ఇక మిర్యాలగూడ డివిజన్లో అసాంఘిక శక్తులను , కార్యకలాపాలను ఉక్కు పాదంతో అణచివేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించబోమని మిర్యాలగూడ డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం తన కార్యాలయంలో సబ్ డివిజన్ లోని పోలీసు అధికారులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, గంజాయి గుట్కా,ఖైని లాంటి మత్తు పదార్థాలు రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారిని గతంలో కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేసే వారిమని కానీ ఇప్పుడు కేసులు నమోదు చేయాలంటూ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. గంజాయి,మద్యం మత్తులో ప్రజల మధ్య అలజడి సృష్టిస్తూ గ్యాంగ్ వార్ లకు పాల్పడే వారిపై రౌడీ షీట్ తెరుస్తామని హెచ్చరించారు. ఈ గ్యాంగ్ వార్ల వెనుక పాత రౌడీ షీటర్ల హస్తం ఉందనే సమాచారం ఉందని విచారణలో రుజువు తేలితే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. మహిళలు, యువతులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల మిర్యాలగూడలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని కోరారు. హైవేలపై విచ్చలవిడిగా వాహనాలు పార్కింగ్ లు చేస్తున్నారని, రోడ్డుకు ఇరువైపులా 75 మీటర్ల లోపు ఎవరైనా వాహనాలు నిలిపివేసి, నిబంధనలకు విరుద్ధంగా పాల్పడితే ఆయా షాపులు,దాబా లు, రెస్టారెంట్లపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో ఇప్పటివరకు డ్రైనేజ్ నిర్మాణం కొనసాగుతున్నందువలన ట్రాఫిక్ అంతరాయానికి కారణమైన చిరు వ్యాపారులపై చూసి చూడనట్లు వ్యవహరించామన్నారు.డ్రైనేజీ నిర్మాణం దాదాపుగా పూర్తికా వచ్చినందున ఇకపై డ్రైనేజీకి లోపల రోడ్డు ను ఎవరు ఆక్రమించినా సహించేది లేదని అన్నారు. సాగర్ రోడ్డు లోని బడా షాపింగ్ మాల్స్ రోడ్డు ఆక్రమించి పార్కింగ్ చేస్తున్నారని గుర్తించామని,ఇప్పటికే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని హెచ్చరించామని, స్పందించకపోతే చర్యలు చేపడతామని అన్నారు. రాత్రి 11 గంటల తర్వాత అత్యవసర సేవల విభాగంలో ఉన్న మెడికల్ షాపులు, ఆస్పత్రులు లాంటివి తప్ప అన్ని షాపులు,హోటల్స్, దాబాలు,మూసివేయాలని, లేనిపక్షం లో చర్యలు చేపడతామని అన్నారు.అక్రమ



దందాలపై, సరుకు నిల్వలపై ప్రతి పౌరుడు బాధ్యతగా పోలీసులకు సమాచారం అందజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు . నియోజకవర్గంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయడంలో తాను ఎలాంటి జోక్యం చేసుకోబోనని, తన పూర్తి సహకారం అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ సబ్ డివిజన్లో నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి పౌరుడు పోలీసులకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు శ్రీను నాయక్, మామిడి రవికుమార్, కృష్ణయ్య, రాంబాబు, కే నరేష్ కుమార్, దాచేపల్లి విజయ్ కుమార్, ఇరుగు రవికుమార్,శోభన్ బాబు,మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అయిల్ పామ్ సాగుతో ఎక్కువ లాభాలు

తుంగతుర్తి జూన్ 11 (ప్రజా జ్యోతి)

వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం మద్దిరాల మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఆయన నివాసంలో పతాంజలి కంపెనీ ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో రైతులు ఎక్కువ లాభాలు ఆర్జించేందుకు అవకాశముందని అన్నారు. పంట కాపునకు వచ్చిన తరువాత ఏడాదిలో ఎకరానికి లక్ష వరకు లాభం రానుందని చెప్పారు. రైతులు సంప్రదాయ పంటలకు బదులుగా అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తరువాత నాలుగో సంవత్సరం నుంచి దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30సంవత్సరాల వరకు ఈ మొక్క దిగుబడి ఇస్తూ రైతులకు ఆదాయాన్ని ఆర్జించి పెడుతుందన్నారు. ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలు గురించి



రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఆసక్తి అనుకూల పరిస్థితులు కలిగి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా చూడాలని పతంజలి కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ప్రభుత్వం కూడా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున రాయితీలను ఇస్తోందన్నారు. 193 రూపాయలు ఉన్న మొక్కకు ₹20 చొప్పున తీసుకొని 173 రూపాలు సబ్సిడీ ఇస్తుందన్నారు. డ్రిప్ సిస్టానికి ఎస్సీ ఎస్టీ వారికి 100% సబ్సిడీ ఇవ్వగా జీఎస్టీ మాత్రమే చెల్లించాలని తెలిపారు. బిసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 10% నగదుతో పాటు జిఎస్టి చెల్లించాలని, ఓసి వారికి 80% సబ్సిడీ ఇవ్వగా 20% నగదు తో పాటు జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు.ఈ పంట దిగుబడిని మార్కెటింగ్ చేయడం కూడా ఎంతో సులభమని, ముందస్తుగానే ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు వచ్చి నిర్ణీత మద్దతు ధరకు కొనుగోలు చేసి తీసుకెళ్తాయన్నారు. ఈ సమావేశంలో పతాంజలి ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్లు భద్రాచలం, రమేష్, కర్ణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన ముస్లిం మైనారిటీలు

భువనగిరి,జూన్ 11 (ప్రజాజ్యోతి)

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా లో ఏర్పాట్లు చేయాలనీ,అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం లో భువనగిరి నియోజకవర్గం,ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ను ముస్లిం మైనారిటీ లతో కలిసి ఈద్గా లో ఏర్పాట్లు చేయాలనీ చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఏర్పాట్లు చేయాలనీ చైర్మన్ ,మరియు



కమిషనర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా,అంజుమన్ కమిటీ యాదాద్రి జిల్ల అధ్యక్షులు ఎంఎ రహీం,మాట్లాడుతూ ఈ నెల 17 తేదీ న రాబోయే బక్రీద్ పండుగను పురస్క రించుకొని హైదరాబాద్ చౌరస్తా వద్దగల ఈద్గాలో మరియు భువనగిరి, చెరువు కట్ట కింద గల నూతన ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన కోసం ఏర్పాట్లు చేయవలసిందిగా ఎమ్మెల్యే ను కోరడం జరిగిందని అన్నారు.అదేవిధంగా రెండు ఈద్గాలలో శాశ్వతంగా మౌలిక వసతులు కల్పించాలని కోరడంతో దీనికి స్పందించిన ఎమ్మెల్యే,వెంటనే అని వసతులు,కల్పిస్తానని హామీ ఇవ్వడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇక్బాల్ చౌదరి అమీన్ మైమన్ ఫారూఖ్ ఇంతియాజ్ ఇస్తియాక్ సుజావుద్దీన్,రఫీ ఉద్దీన్ ఘోరి అవేస్ చిస్తి మజర్,హమీద్ పాల్గొన్నారు

# పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టి,పనులు ప్రారంభించిన, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 11 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని అర్బన్,కాలనీ ఒకటో1 వ వార్డు మరియు,15వ,వార్డు లో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి స్థానికులు కలిసి రైల్వే బ్రిడ్జ్ మరియు,అండర్ పాస్ సమస్యలు వివరించడం తో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తనతో పాటు ఉన్న అధి కారులను ఆదేశించి 24లక్షల రూపాయలు విలువ చేసే పనులకు,కొబ్బరికాయ కొట్టి వెంటనే పనులకు శంకు స్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్స రాలుగా,ప్రధాన సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని గత ప్రభుత్వ పాలకులు,తూతూ మంత్రంగా ఏదో మేం చేసాం అన్నట్టుగా చిన్న మోరి ప్రహరీ గోడ లాగా కట్టి,చేతులు దులుపు కున్నారని అన్నారు.అర్బన్ కాలనీ,వాసులకు రైల్వే గేట్ చాలా పెద్ద సమస్య అత్యవసర పరిస్థితుల్లో,ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ,వచ్చినప్పుడు ఎలాంటి సదుపాయం లేక



బాధపడుతున్న చికిత్స నిమిత్తం తాత్కాలికఅంబులెన్స్ వచ్చే,విధంగా టు,వీలర్ త్రీ వీలర్ వెళ్లే విధంగా సమస్యను పరిష్కారం కొరకుఎమ్మెల్యే24 లక్షల రూపాయల నిధులతో ఇట్టి పనులను వెంటనే అమలు చేసారని,కాలనీ ప్రజల తరఫున ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో,ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దివంగత రామోజీరావుకు ఘన నివాళులు



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :- బోధన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీ గ్రూపు సంస్థల అధిపతి దివంగత రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రెస్ క్లబ్ సలహా దారులు సాగిరాజు బలరామ రాజు,అధ్యక్షుడు తేళ్ల రవి కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్(వాసు) లు మాట్లాడుతూ రామోజీరావు మీడియా రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుర్షిద్, గోపి, అహ్మద్, సునీల్, రాజులాల్, స్వామి, మధు, రాజశేఖర్, జగన్, రాజేష్, శివ, శివ ప్రసాద్, మేరాజ్, రఫీక్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

– పీఓడబ్లూ నాయకుల డిమాండ్




బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :- గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు పరుస్తున్నందుకు పీఓడబ్లూ పట్టణ అధ్యక్షురాలు హర్షం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని అలాగే కొనసాగిస్తూ బస్సుల సంఖ్యని పెంచాలంటూ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ బస్ డిపో ముందు మంగళవారం ధర్నా చేసి,డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వం బస్సుల సంఖ్యను తగ్గించిందని దాని మూలంగా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,పురుష ప్రయాణికులు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కొనసాగించడం మూలంగానే మాకు ఈ ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళలను నిందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజులు అయితే చదివే పిల్లలకు పాఠశాలలు,కళాశాలలు ప్రారంభమవుతాయని దాంతో ఇంకా ఎక్కువ సమస్యలు ఎదురవుతాయని ఎక్స్ప్రెస్,ఆర్డినరీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. పొమ్మనలేక పొగ పెడుతున్నట్లు ప్రజలలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పట్ల వ్యతిరేకత పెరిగాక దీన్ని రద్దు చేయాలని చూస్తే ప్రగతిశీల మహిళా సంఘం సహించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బీపాషాబేగం, గంగామని, లక్ష్మి, సాయవ్వ, రేహనాబేగం, కళావతి, హైమది, కే.నాగమణి, సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## బడీబాట కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీచైర్మెన్






మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 11 బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ దాదాన్నగారి విఠల్ రావు అన్నారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బోర్గం(కే)గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ పెద్దలు పనికి,పిల్లలు బాడీకి అనే నినాదంతో అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు కోరారు. అనంతరం అమ్మ అదర్శ పాఠశాలల కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి,కార్పొరేటర్ రాయ్ సింగ్,శ్రీనివాస్ ఏఈ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 11 మండలంలోని మాణిక్ భండారు శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను మాక్లూర్ ఎస్ఐ సుధీర్ రావు మంగళవారం పట్టుకున్నారు. ఎస్ఐ కథనం ప్రకారం గత కొంత కాలంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నరన్న పక్క సమాచారం మేరకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ప్రదేశానికి వెళ్లగా అక్కడ రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. పట్టుకున్న రెండు ట్రాక్టర్లను మాక్లూర్ పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

## పిర్యాదులు పరిష్కరించాలని తహసిల్దార్ ఎంపీడీఓలకు దరఖాస్తులు అందజేత



రాజంపేట ప్రజాజ్యోతి జూన్ 11 :- నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గ్రామగ్రామాన ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటుచేశారు. ఏర్పాటు చేసిన పిర్యాదుల పెట్టెలో ప్రజలు వేసిన సమస్యలను పరిష్కరించడానికి మండలానికి సంబంధించి గ్రామాల పిర్యాదుల వివరాలను రాజంపేట మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ ఎంపీడీఓ లకు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తరుపున మండల బిజెపి నాయకులు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా తనకే సంప్రదిస్తే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టేను ఏర్పాటు చేశారని అందులో వచ్చిన వ్యక్తిగత సమస్యలు, విద్య, వైద్యం కి సంబంధించిన సమస్యలు తన పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అందులో భాగంగా వచ్చిన ఫిర్యాదుల్లో రెవెన్యూ,రేషన్ కార్డులకు సంబంధించిన పిర్యాదులను తహసీల్దార్ కు పించన్,పారిశుధ్యం కు సంబంధిన పిర్యధులను ఎంపీడీఓ కు ఇవ్వడం జరిగిందని, గత కొన్ని రోజులుగా ఎన్నికల కోడ్ దృష్ట్యా అధికారులకు ఇవ్వడం కుదరలేదు అని అన్నారు. వీటి పరిష్కారం విషయంలో అధికారులు ఎమ్మెల్యే కు వివరణ ఇస్తారని అన్నారు. మండలానికి సంబంధించి తహసీల్దార్ కు 17 పిర్యాదులు, ఎంపీడీఓ కు 4 పిర్యాదులు ఇవ్వడం జరిగింది. కావున నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా పిర్యాదుల పెట్టెలో వేస్తే నేరుగా ఎమ్మెల్యే దృష్టికి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీను, నయకులు గంగారెడ్డి, సంపత్ రెడ్డి, రమేష్, రాము, సాయిరెడ్డి, దుర్గాప్రసాద్, మనోహర్, సంతోష్, నరేష్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటిపై జిల్లా అధికారులతో సమీక్ష

– ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 11. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ఎస్సి,ఎస్టీ, ఓబిసి, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మంచినీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, జిల్లా పంచాయతీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పైప్ లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి అరికడుతూ మంచినీటిని సరఫరా చేయాలన్నారు. కామారెడ్డి మునిసిపాలిటీల్లో 18,800 గృహ సముదాయాలకు ప్రతిరోజు 18.23 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా మిషన్ భగీరథ, పెద్ద చెరువు, బోర్ వెల్స్ ద్వారా 10.59 మిలియన్ లీటర్ల నీటిని రోజు విడిచి రోజు సరఫరా చేస్తున్నామన్నారు. తరచూ జిపిఆర్ పైప్ లైన్ లీకేజీలవల్ల నీరు సక్రమంగా రావడం లేదని, భవిష్యత్తు పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇందల్వాయి నుండి మల్లన్నగుట్ట వరకు 24.7 కిలో మీటర్ల మేర రూ. 195 కోట్ల తో నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టనున్నామని, టెండర్లు పూర్తయ్యాయని నిధుల మంజూరు కోసం మంత్రితో చర్చించి ఆరు మాసాలలో పనులు పూర్తి చేస్తామన్నారు. అమృత్ 2.0 క్రింద కామారెడ్డి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు రూ. 93 కోట్లతో రూపొందించిన కార్యక్రమం అగ్రిమెంట్ కావలసి ఉన్నదని, త్వరలో అగ్రిమెంట్ చేసుకొని పనులు ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం పెద్ద చెరువు తో పాటు టేక్రియాల్ చెరువు నుండి కామారెడ్డి పట్టణానికి మంచినీటి సరఫరాకు విడివిడిగా ప్రతిపాదనలు రూపొందించవలసినదిగా అధికారులకు సూచించారు. పనులు పూర్తి కావడానికి సమయం పడుతున్నందున తాత్కాలికంగా నీటి ఎద్దడి నివారణకు బోర్ వెల్స్ రీఛార్జ్ కు చర్యలు తీసుకోవలసిందిగా మునిసిపల్ కమీషనర్ కు సూచించారు. కాగా మునిసిపాలిటీలో రూ. 21 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, అందులో ఫిల్టర్ బెడ్ ల ద్వారా మంచినీటి సరఫరాకు రూ. 17 కోట్ల విద్యుత్ బకాయిలు ఉన్నాయని ప్రభుత్వ సలహాదారుకు తెలుపగా సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, నీటి పన్ను వసూలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టిఎఫ్ ఐడిసి పథకారం క్రింద కామారెడ్డి మునిసిపాలిటిటీ లో రూ. 24 కోట్లతో పలు పనులు చేపడుతున్నామని షబ్బీర్ అలీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సరఫరా చేస్తున్న నీరు పసుపు రంగులో వస్తున్నదని, వాసన వేస్తున్నదని ఫిర్యాదులు వస్తున్నాయని, నాణ్యత గల నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. కాగా గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకాధికారులు గత మే 7 నుండి 15 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లీకేజీలను అరికట్టడంతో పాటు బోర్ వేల్స్, రీ-ఛార్జి, మోటార్ల బిగింపు, నీటి సరఫరా కానీ ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా సరఫరా వంటి వంటి పనులు చేపట్టారని, ప్రస్తుతం నీటి ఎద్దడి లేదని కలెక్టర్ వివరించారు. రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించే కాళేశ్వరం 22 వ ప్యాకేజి పనుల ప్రగతిని సమీక్షిస్తూ ప్రస్తుత సంవత్సరంలో చేపట్టు పనులు, పెండింగ్ బిల్లుకు సంబంధించి రూ. 375 కోట్ల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ ఈ ఈ విద్యావతికి సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ ఈ రాజేంద్ర కుమార్, ఈ లు స్వప్న, నరేష్ కుమార్, రమేష్, పబ్లిక్ హెల్త్ ఈ ఈ తిరుపతి కుమార్, డిపిఓ శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పిర్యాదులు పరిష్కరించాలని ఎమ్మార్వో, ఎంపీడీవోలకు దరఖాస్తులు అందజేసిన బీజేపీ నాయకులు



మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 11. నియోజక వర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గ్రామ గ్రామాన ఏర్పాటు చేసిన పిర్యాదుల పెట్టెలో మండలానికి సంబంధించి ప్రజలు వేసిన పిర్యాదుల వివరాలను మాచారెడ్డి మండల కేంద్రం లో స్థానిక ఎమ్మార్వో కు మండల బీజేపీ నాయకులు ఎమ్మెల్యే తరుపున దరఖాస్తులను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమణ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా తనకే సంప్రదిస్తే పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టేను ఏర్పాటు చేశారని అందులో భాగంగా వచ్చిన ఫిర్యాదుల్లో రెవెన్యూ, రేషన్ కార్డులకు సంబంధించిన పిర్యాదులను ఎమ్మార్వో కి ఇవ్వడం జరిగిందని, గత కొన్ని రోజులుగా ఎన్నికల కోడ్ దృష్ట్యా అధికారులకు ఇవ్వడం కుదరలేదు అని అన్నారు. వీటి పరిష్కారం విషయంలో అధికారులు ఎమ్మెల్యే కి వివరణ ఇస్తారని అన్నారు. మండలానికి సంబంధించి ఎమ్మార్వో కి 47 పిర్యాదులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు వెంకట్ రెడ్డి, బాల్ రాజు, చారి, నర్సింలు, భరత్, వోదేలు, కళ్యాణ్, రవి, నరేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఫాం పండు నిర్మాణాలు చేపట్టాలి

– రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కామారెడ్డి జిల్లా తాడ్వాయి జూన్ 11 (ప్రజా జ్యోతి):- రైతులు పాం పండు నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు .తాడ్వాయి మండలం ఎర్రపాడు రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు .భూగర్భ జలాలను మరింత పెంచుకోవడం కోసం రైతులు పాంపండు నిర్మాణాలు చేపట్టాలన్నారు .రైతులు పాము పౌండ్ నిర్మానాలు కొనసాగించి తమ ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు .ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు .పత్తి పంట సాగు విధానంపై అవగాహన కల్పించారు .రైతులు మరింత అవగాహన పెంచుకొని అధిక దిగుబడులు తీసుకోవాలని సూచించారు .రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాన్ని కొనసాగించాలని కోరారు .రసాయనిక ఎరువుల వాడకంతో భూములు సారవంతాన్ని కోల్పోతున్నాయని తెలిపారు .రైతులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు .తహసిల్దార్ రహీంద్దీన్, ఎంపీ ఓ ఏప్సిబారాణి ,తాడ్వాయి మండలం వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ ,ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

## వినియోగదారులు మోసపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూసుకోండి

– సీఆర్ఓ భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నరేష్



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 11 కామారెడ్డి జిల్లా కేంద్రంలో సప్లై చేస్తున్న గ్యాస్ కంపెనీలు వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి. అంతేకాకుండా ఖాళీ సిలిండర్ల పంపిణీ కహానీలు చెబుతున్న నిర్వాహకులు, కిరాణ షాపుల నిర్వాహకులు వినియోగదారున్ని ఎక్కడికి అక్కడ మోసం చేస్తున్నారని సిఆర్ఓ భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇసాయిపేట నరేష్ మండిపడ్డారు. జిల్లాలోని భారీ మోసాలు తప్పడం లేదు ఎటు చుసిన ఎటు వెళ్లిన అడుగడుగున మోసం, ఎప్పుడు బిజీ బిజీ వుండే ప్రజల జీవితాలతో చలగాటమాడుతు అందినకాడికి దోచుకుంటున్నారు. అమాయకులను చూసి అనేక మోసలకు పాల్పడుతున్నారు అయితే అన్ని మోసాలు వేరు, ఇదిగో ఇప్పుడు ఈ మోసం గురించి తెలిస్తే కచ్చితంగా మేల్కొనక తప్పదు మీరు గ్యాస్ సిలిండర్ బుక్ చేశారా అయితే మీ ఇంటికి గ్యాస్ సిలిండర్ వచ్చిందా ఒక్కసారి ఆ సిలిండర్ ను స్వయంగా మిరే ఎత్తి చూడండి బరువుగానే ఉందా అయితే పర్వాలేదు అనుకోండి అందులో కూడా మోసం ఉండక తప్పదు 14.5 కిలోల గ్యాస్ సిలిండర్లో కేవలం 10 నుండి 12 కిలోల గ్యాస్ మాత్రమే నింపి పంపిణీ చేస్తున్నారు. అంతే కాదండీ ఏకంగా ఖాళీ సిలిండర్ లను కూడా సరఫరా చేస్తున్నారు. అని విశ్వసనీయ సమాచారం. ఇది నిజమండి మీరు ఒక్కసారి మీ సిలిండర్ పరీక్షించి తీసుకోండి అయితే ఇలాంటి ఘటనలు జిల్లాలో ప్రతిచోట జరుగుతుంది. కాబట్టి వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర కార్యదర్శి ఇసాయిపేట నరేష్ తెలిపారు. అలాగే కిరాణాం దుకాణంలో కూడా వినియోగదారులు మోసపోతున్నారు మోసం చేస్తున్నారు. కూల్ డ్రింక్కులు ఎమ్మార్పీ రెట్లకంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు అలాగే ఇంట్లో వాడుకునే నిత్యావసర సరకులు కూడా నాణ్యత లేనివి అమ్ముతున్నారు. వినియోగదారులు వస్తువులు కొనే ముందు ఒక్కటికి రెండు సార్లు చూసుకొని కొనుగోలు చేయాలని ఇసాయిపేట నరేష్ అన్నారు.

## నేడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్‌కు రాక



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా నేడు ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బోధన్ కు విచ్చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి నాగనాత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) నందు విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ అందించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని అన్నారు.

## ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :- తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న శుభ సందర్భంగా నేడు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వి.హనుమంతరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు అభిమాన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రూరల్ ఎమ్మెల్యేను కలిసిన గ్రామాభివృద్ధి కమిటీ



సిరికొండ, జూన్ 11 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ..... చిన్నవాల్గోట్ గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని,వాటిని పరిష్కరించాలని కోరారు. ఆర్టీసీ బస్సు,గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం, సబ్ స్టేషన్,డ్రైనేజీలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చెర్మెన్ బాడాల రాజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రొండ్ల గోవర్ధన్ రెడ్డి,గుంటపల్లి పావుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల గోదామును తనిఖీ చేసి సీజ్ చేసిన ఏడిఏ



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 11 : ఈనెల ఆరవ తేదీన రెంజల్ ప్రాథమిక సహకార సంఘం ఎరువుల ఫర్టిలైజర్ దుకాణాన్ని సీజ్ చేసిన గోదాములోని ఎరువులను బోధన్ ఏడిఏ సంతోష్ తనిఖీ చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో గల ఎరువుల గోధుమ లోని సుమారు 1170 బస్తాలను వాటి విలువ సుమారు పది లక్షల 66,601 గల నిల్వ ఎరువులు లకు సంబంధించిన రికార్డులను బస్తాలను ఆయన తనిఖీ చేశారు. 12వ తేదీన జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ లో హాజరు పర్చునున్నట్లు అధికారులు తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి రాము తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ కుళాయిలపై ఇంటింట సర్వే



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 11: గ్రామాలలోని నిరుపేదలకు త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మిషన్ భగీరథ కుళాయిలు పై ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో ని ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ కుళాయిలు ఉన్న వాటి యొక్క వివరాలను కుటుంబాలకు సంబంధించిన ఆధార్ నమోదును చేసుకొని యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కుళాయిలపై ఇంటింటి సర్వే గత పది రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజల సహకారం అందించాలని అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు, గౌతమి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బడి మానేసి బయట ఉండొద్దు

**బడి భాటలో 2 వందల మంది అధికారులు**

**ఎన్ని అడ్డంకులు ఎదురైనా చదువును ఆపొద్దు**

**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కలెక్టర్**

మెదక్ నర్సాపూర్ ప్రజాజ్యోతి : మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలంలోని జాక్కపల్లి గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం రాత్రి గ్రామ ప్రజలతో మమేకమై మాట్లాడారు. తదనంతరం పల్లె నిద్ర కు ఉపక్రమించారు . మంగళవారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు గ్రామంలోని ప్రతి వాడ వాడలో తిరుగుతూ ప్రతి ఒక్క ఇంటికి వెళ్ళారు. ప్రతి ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులను పలకరించారు. కుటుంబంలో ఉన్న పిల్లల గురించి ఆరా తీశారు . కుటుంబంలో ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు, వారి వయసెంత, ఎక్కడ చదువుతున్నారు అని తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న 250 కుటుంబాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆయన వెంట అధికారులు ప్రజలతో మమేకమై మాట్లాడారు. గ్రామంలో ఉన్న వేరే రాష్ట్రం నుంచి వలస వచ్చిన కుటుంబాన్ని సైతం ఆయన వివరాలు సేకరించారు. పిల్లలతో ఎలా చదువుతున్నారు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలన్నారు. పిల్లలు పాఠశాలకు రోజు వెళ్ళాలని , బడి మానేసి బయట ఉండొద్దన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదుర్కొని చందువును కొనసాగించాలని ,వివిధ పోటీ పరీక్షలు, ప్రయత్నాలు



చేయాలన్నారు. అంగన్వాడి పిల్లలు ప్రైమరీ పాఠశాలల్లో , ప్రైమరీ స్కూల్ పిల్లలు హై స్కూల్ లలో , హై స్కూల్ పిల్లలు ఇంటర్ కళాశాలల్లో,ఇంటర్ చదువుతున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో చేరాలని, డిగ్రీ అయిపోయిన వారు, ఉన్నత చదువులు చదువుతూ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు స్ఫూర్తినింపారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో అన్ని వసతులు కల్పించామని విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, నాణ్యమైన భోజనం,తో పాటు అనుభవం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నారని ,గత సంబీ పదవ తరగతి లో మంచి మార్కులతో 17 మంది పిల్లలు 10/10 మార్కులు అమ్మాయిలు సాధించడం జిల్లాకు గర్వకారణం అన్నారు. చదువు విషయంలో ఆడ – మగ తేడాలు చూపొద్దని, అందరినీ సమానంగా చూడాలన్నారు. బడిబాట కార్యక్రమం జూన్ 20



వరకు కొనసాగుతుందని జిల్లాలో ఉన్న పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని, తమ పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 200 మంది పైగా ప్రత్యేక అధికారులు సోమవారం రాత్రి పల్లె నిద్ర చేసి, మంగళవారం ఉదయం బడిబాట కార్యక్రమాన్ని ఆ యా గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి, నర్సాపూర్ తహసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో మధులత, ఎంఈఓ బుచ్చయ్య నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తు ల స్వికరణ

### ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రావు



మెదక్ ప్రజాజ్యోతి : ప్రభుత్వ ఐటిఐ మెదక్ నందు 2024 - 2025 ఒక సంవత్సరము మరియు 2024 - 2026 రెండు సంవత్సరాల కాలవ్యవధి గల వివిధ కోర్సులు / ట్రేడ్ల లలో ప్రవేశానికి ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోడానికి తేది. 10-6-2024 నుండి తేది. 14-6-2024 వరకు పోడిగించడమైనది. ఇట్టి అవకాశమును, ఐ.టి.ఐ లలో ప్రవేశానికి ఆసక్తి కలిగిన అభ్యర్థులందరు ఆన్లైన్ దఖాస్తులు చేసుకోగలరని ప్రభుత్వ ఐ.టి.ఐ, మెదక్, ప్రిన్సిపాల్, పి. చంద్ర శేఖర్రావు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## అమ్మ ఆశీస్సులతో అందరు సుభిక్షంగా ఉండాలి

### జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

మెదక్ నర్సాపూర్ ప్రజాజ్యోతి : నర్సాపూర్ పట్టణంలో మంగళవారం జరిగిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 13వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు



గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ మదన్ రెడ్డి లు అమ్మవారి ఆశీస్సులతో ఈ వర్షాకాలం తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, మంచి పంటలు పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్,లలిత నర్సింగ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, రాధ క్రిష్ణ గౌడ్, రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ మండలం మహిళ అధ్యక్షురాలు వినోద, నర్సాపూర్ మండలం ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, వెంకటరామిరెడ్డి, రాజు యదవ్, శివ్వంపేట్ మండలం యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహా చారి, శివ కుమార్, మల్లేష్ యదవ్,తదితరులు పాల్గొన్నారు.

## 80 వేల చెక్కును అందించిన రాజిరెడ్డి

కొల్చారం ప్రజాజ్యోతి : . ఆపదలో ఆపద్బాంధవుడులా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మంగళవారం పార్టీ కార్యాలయం లో భాదితుడు రంగంపేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఊరడి విజయ్ కుమార్



భార్యకు ఊరిడి లక్ష్మీకి అత్యవసర చికిత్స నిమిత్తం కిడ్నీ సంబంధిత వ్యాధితో నిమ్స్ హాస్పటల్ చికిత్స నిమిత్తం 80 వేల చెక్కును అందించారు.. ఆపదలో ఆపద్బాంధవుడులా ఆదుకున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రఘునందన్ రావు గెలుపు పట్ల పుట్ట కరుణాకర్ హర్షం

రాయపోల్ జూన్ 11 (ప్రజా జ్యోతి): మెదక్ ఎంపీగా మాధవనేని రఘునందన్ రావుగెలుపు పట్ల బీజేపీ దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పుట్ట కరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. గత నెల మే 13న జరిగిన లోకసభ ఎన్నికల ఫలితాలు లో మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపొందడం అర్పించదగ్గ విషయమని దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పుట్ట కర్ణాకర్ అన్నారు ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్



పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మెదక్ ప్రజలు మాత్రము మాధవనేని రఘునందన్ రావుకు ఓటు వేసి ఎంపీగా గెలిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను చిత్తు చేసి మెదక్ ఖిల్లా పై బీజేపీ జెండాను ఎగురవేసామని తెలిపారు. ఈ సందర్భంగా దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పుట్ట కర్ణాకర్ మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం చాలా సంతోషకరమైన విషయమని దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పుట్ట కర్ణాకర్ అన్నారు మెదక్ జిల్లా గులాబీ అడ్డలోగులాబీవాడిపోయిందని, కమలం మాత్రం వికసించిందన్నారు. బిజెపి పార్టీ కోసం పార్టీ శ్రేణుల కోసం పార్టీ నాయకత్వ అడుగుజాడల్లో నడుస్తున్న మాధవనేని రఘునందన్ రావును గెలిపించడం పట్ల మెదక్ పార్లమెంట్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయేరోజుల్లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల కోసంఎంపీగా మాధవనేని రఘునందన్ రావు తన శక్తివంచనలేకుండా కృషి చేస్తాడని అన్నారు. దేశ భవిష్యత్ తీర్చిదిద్దే మోడీ నాయకత్వంలో మన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పలుపంచుకుంటారని అన్నారు. దేశప్రజల రక్షణకే బిజెపి కవచంలా ఉందన్నారు. ఎంపీమాధవనేని రఘునందన్ రావు నాయకత్వంలో మనమెదక్ పార్లమెంటు నియోజక వర్గాన్ని మాధవనేని రఘునందన్ రావు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాడని అన్నారు .

## వర్షాలు ఈసారి సమృద్ధిగా కురవాలని 11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత రామ నామాలతో సీతారాములను అభిషేకించిన రామకోటి రామరాజు



రాయపోల్ జూన్ 11 (ప్రజా జ్యోతి) ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మంగళవారం నాడు 11కోట్ల, 11లక్షల, 11వేల లిఖిత అమృత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్థవ్యస్థంగా మారుతుందన్నారు.

## మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు స్వీకరణ

### ఈనెల18 తేదీ వరకు చివరి గడువు

### రీజినల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్


కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్11 మెదక్ జిల్లాలోని మెదక్, కౌడిపల్లి గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, 2 నుండి 5 వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఎస్టీ విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ ఒకటవ తరగతిలో అడ్మిషన్స్ 2 తరగతి నుండి 5వ తరగతి వరకు కాళీ ఉన్న దరఖాస్తులు ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. కౌడిపల్లి, మెదక్ మండలాలకు చెందిన విద్యార్థినులు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం ఇస్తామన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు బర్త్ సర్టిఫికెట్ రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తు ఈనెల18 తేదీ వరకు సమర్పించాలన్నారు. మెదక్ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 సీట్లు, ఐదవ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కౌడిపల్లి మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30, రెండవ



తరగతిలో 6, ఐదవ తరగతిలో 3 సీట్లు ఉన్నాయన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులాల్లో సీబీఎస్ లో విద్యాబోధన ఉంటుందని ఈ ఫోన్ నెంబర్లు 9441917170,9502133531 సంప్రదించాలని కోరారు

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చేర్యాల (ప్రజాజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను చెర్యాల రెవెన్యూ అధికారులు సోమవారం పట్టుకున్నారు.



నంగునూర్ మండలం ఖాతా గ్రామం నుండి చేర్యాల పట్టణానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ పట్టుకొని తహశీల్దార్ కార్యాలయనికి తరలించారు. చేర్యాల మండలంలోని కమలయపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 15 ట్రాక్టర్ల ఇసుకను కొన్ని రోజుల క్రితం సీజ్ చేశారు. సీజ్ చేసిన 15 ట్రాక్టర్ల ఇసుకను బుదవారం నాడు చెర్యాల్ తహశీల్దారు కార్యాలయంలో వేలం వేయనున్నట్లు అధికారులు తెలియజేశారు.

## నిమ్జ్ పరిధిలోని భూమి లేని కూలీలకు పునరావాసం కల్పించిన తరువాతనే భూములను స్వాధీనం చేసుకోవాలి

### హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ డిమాండ్

జహీరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలోని నిమ్జ్ కార్యాలయం ముందు,ఎల్గోయి, ముంగి తండా, ముంగి గ్రామాలకు



చెందిన కూలీలు ధర్నా చేసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.రాంచందర్ మాట్లాడుతూ కూలీలకు ఉన్న 2013 చట్టంలోని హక్కులు మరియు 2016లో హై కోర్టు ఆదేశాల ప్రకారం భూమి లేని కూలీలకు పునరావాసం కలిపించాలని డిమాండ్ చేసినారు. రెవెన్యూ మరియు నిమ్జ్ అధికారులు భూములను స్వాధీనం చేసుకొంటామని, పంటలు వేయారదని, అంటున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2013 చట్టం లో వ్యవసాయ కూలీలకు, ఇతరులకు కల్పించిన హక్కులను అమలు చేయాలని కొరినారు. అధికారులు ఏమి అమలు చేయకుండా భూములను స్వాధీనం చేసుకోరదని, హై కోర్టు ఆదేశాలను అమలు చేయాలని కొరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కె.లక్మాన్, యం. శంకర్, సంజీవులు, పాండు, నర్సిములు, షెకెర్,సుజాత, రేకమ్మ, సత్యమ్మ, నిలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మర్కూక్ రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం

మర్కూక్ జూన్ 11(ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన నిర్వహించారు అందులో భాగంగా మర్కుక్ రైతు వేదిక నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రత్తి ని అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసుకోవాలని సూచించారు. ఇందులో మొక్కల సంఖ్య పెరిగి



దిగుబడులు పెరుగుతాయి అని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు పాల్గొని శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం అని ఈ పద్ధతిని అందరు రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలందు నిర్వహించబడునని రైతులకు సూచించడం జరిగింది. రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియోకాన్ఫరెన్స్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పద్ధతి విధానంలో రైతులు నేరుగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఇట్లాంటి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గోపి ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ పంటల సాగులో మెలుకులకు సంబంధించిన వివిధ అంశాల గూర్చి ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు చర్చించబడుతుందని కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని,రైతాంగానికి ఉపయోగపడే విధంగా వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తల ద్వారా ప్రముఖుల ద్వారా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని కావున రైతులు ఎక్కువ సంఖ్యల్లో ఆయా క్లస్టర్ పరిధిలో గల వీడియో కాన్ఫరెన్స్ కలిగిన రైతు వేదికల నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులను కోరారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి గారు సేంద్రియ వ్యవసాయం పై తన అనుభవాల్ని రైతులతో పంచుకున్నారు.

మర్కుక్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సు నందు ములుగు వ్యవసాయ సంచలకులు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్,భాను శ్రీ, రైతులు సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన బ్రాహ్మణ సమాజం కార్యవర్గం

జహీరాబాద్, జూన్ 11( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ జహీరాబాద్ శాఖ కార్యావర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను కంచర్ల రాం ప్రసాద్, జగదీశ్వర్ కులకర్ణి, వసంత్ రావు, కిరణ్ పురోహిత్, మహేష్ జోషి, శంకర్ రావు, అనంత్ రావు కులకర్ణి, రమేష్ భట్ లు ఎన్నికయ్యారు.



జిల్లా అధ్యక్షులు సురేష్ జోషి ఆధ్వర్యంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమా చంద్రకాంత్, జిల్లా ముఖ్య సలహాదారు రాధా కృష్ణమూర్తి శర్మల పర్యవేక్షణలో నిర్వహించగా జహీరాబాద్ కార్యావర్గానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లుగా రాజ్ కుమార్ దేశ్ పాండే, బాల్ చందర్ జోషిలు ఎన్నికయ్యారు. ఇక ఉపాధ్యక్షులుగా పుణీత్ దీక్షిత్, కృష్ణ రావు కులకర్ణి, డాక్టర్ వెంకట్ రమణ, గౌరవ సలహాదారులు డాక్టర్ శేషు పద్మనాభ రావు, శ్యామ్ రావు కుల్కర్ణి, మద్రి రమేష్ కుల్కర్ణి, మాణిక్ రావు జోషి, సహాయ కార్యదర్శు లుగా ఎస్. పరమేశ్వర్ అయ్యర్, విజయ్ కుమార్ కుల్ కర్ణి, ప్రచార కార్యదర్శిగా జె శ్రీనివాస్ శాస్త్రి లు ఎన్నికయ్యారు. కార్యక్రమ నిర్వహణ బాద్యులుగా అనంత్ రావు కుల కర్ణి, నారాయణ అయ్యర్, రాఘవేందర్ కులకర్ణి, కార్యవర్గ సభ్యులు గా మురళి అయ్యర్, భగవాన్ కులకర్ణి, వెంకట్ కులకర్ణి, వెంకట్ జోషి,

**మహిళా కార్యవర్గం ఎన్నిక**

ఇక మహిళా కార్యవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సరస్వతి కులకర్ణి, అఖిలా జోషి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా భవాని కులకర్ణి, ఉపాధ్యక్షులు గా నర్మదా దేశ్ పాండే, గాయత్రి అయ్యర్, మంజులా కులకర్ణి, న్యాయ సలహాదారులు గా జె ఉమారాణి, గౌరవ సలహాదారులుగా డాక్టర్ సౌమ్య, హేమ లత, వరలక్ష్మి, విజయలక్ష్మి, కార్యనిర్వాహన అధికారులు గా కె.కవిత జోషి, విజయలక్ష్మి, కార్యదర్శి గా గాయత్రి జోషి, కార్యవర్గ సభ్యులుగా మంగళ అయ్యర్, సువర్ణ, సుధా రాణి, శృతి జోషి, పుష్ప కులకర్ణి, పుష్ప జోషి, మంజులా జోషి, ఆశ కులకర్ణి, వర్ష కులకర్ణి, కవిత జోషి లు ఎన్నికయ్యారు. కాగా ఎన్నికైన నూతన కార్యవర్గంతో జిల్లా నాయకులు ప్రమాణ స్వీకారం చేయించారు.

## ప్రత్తి అధిక సాంద్రత పద్ధతిలో యాంత్రికరణ తప్పనిసరి

మర్కూక్ జూన్ 11(ప్రజాజ్యోతి )ప్రస్తుతం పెరుగుతున్న కూలీల సమస్య దృశ్య ప్రతి పంటను విత్తనం రైతులకు చాలా భారంగా మారిందని ఇప్పలగూడెం తో సహా పలు గ్రామాల రైతులు పత్తి విత్తనాన్ని న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి విత్తుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్ మరియు డాక్టర్ పల్లవి రైతులకు సూచించారు. ఈ పద్ధతిలో వేసుకోవడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చని మొలక శాతం కూడా పెరుగుతుందనిమరియు విత్తేటప్పుడు ఎరువులు కూడా వేసుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా మరియు 20 నుండి 30 వరకు వస్తున్నాయి. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 25-30 కేజీల యూరియా 15 కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం పెరగడం, పంటకాలం పెరగడం, తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రావడం లేదు. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు మనోజ్ వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రైతు మంద నాగి రెడ్డి మరియు, రైతులు పాల్గొన్నారు.



## కరుణించు రేణుక ఎల్లమ్మ తల్లి

### –మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు

తాండూర్ జూన్ 11 ప్రజా జ్యోతి :- రాష్ట్ర సరిహద్దులో కొలువు తీరిన కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని కర్ణాటక తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివస్తున్నారు. కొత్తగా వివాహం చేసుకున్న జంటలతో పాటు వివాహం



చేసుకోబోయే యువతీ,యువకులు అమ్మవారికి ప్రత్యేక మొక్కలు సమర్పించుకున్నారు. మంగళవారం శుక్రవారం రోజుల్లో రేణుక ఎల్లమ్మ మాతను దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తుంటారు. జాతర ఉత్సవాలు నెలరోజులపాటు జరగడంతో భక్తుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆలయ నిర్వాహకులు చెప్తున్నారు.

## ఎండ్-టు-ఎండ్ కస్టమైజేషన్‌ను ప్రవేశపెట్టిన లెనోవో

హైదరాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) : టెక్నాలజీ పవర్ హౌస్ అయిన లెనోవో సంస్థ దేశంలోని గేమింగ్ కస్టమర్ల కోసం ఎండ్-టు-ఎండ్ కస్టమైజేషన్ ఆప్షన్లను ప్రవేశపెట్టినట్లు లెనోవో ఇండియా డైరెక్టర్, కేటగిరీ




హెడ్ ఆశిష్ సిక్కా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీని ద్వారా డెస్క్ టాప్ కంప్యూటర్లలో సరికొత్త ప్రమాణాలు సృష్టించినట్లు పేర్కొన్నారు. ఈ బ్రాండ్ గేమింగ్ డెస్క్ టాప్ లపై సమగ్ర స్థాయి కస్టమైజేషన్ అందిస్తోందన్నారు. తద్వారా వినియోగదారులు వారి ప్రత్యేక అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా వారి కంప్యూటింగ్ అనుభవాన్ని రూపొందించడానికి సాధికారత కల్పిస్తుందన్నారు.

## త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని వినతి

మౌలాలి, జూన్ 11, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని న్యూ మోడల్ సుధా నగర్ కాలనీలో త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు మేకవ మోహన్ యాదవ్



కోరారు. మంగళవారం ఆయన మౌలాలి ట్రాన్స్ కో డిఈ సుభాష్ ను కలసి వినతిపత్రం సమర్పిం చారు. ఈ కాలనీలోని వీధి నెంబర్ 2, 3, 4, 5,8, త్రీఫేస్ కరెంట్ లైన్ లేక పోవడంతో కాలనీవాసు లు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపా రు.సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరాతో ఇళ్ళల్లో టీవీ, ఫ్రిడ్జ్, ఏసి సరిగ్గా నడవని పరిస్థితిలో ఉన్నాయన్నా రు. ఈ సమస్య పరిష్కా రానికి సత్వర చర్యలు తీసుకోవాలని డిఈని కోరారు. తమ వినతికి డి ఈ సుభాష్ సానుకూలం గా స్పందించారని మోహ న్ యాదవ్ తెలిపారు. వీలైన త్వరగా ఈ కాలనీలో త్రీఫేస్ లైను వేయడానికి ప్రయత్ని స్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మౌలాలి డివి జన్ మహిళా కమిటీ మాజీ అధ్యక్షురాలు భానుకృష్ణ , కార్యదర్శి శ్రీలత రెడ్డి, నాయకులు మహేష్ యాదవ్, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ లో సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన జోనల్ కమిషనర్ స్నేహ శబరి

శేరిలింగంపల్లి, జూన్11(ప్రజాజ్యోతి) గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధిపనులపై పాదయాత్ర నిర్వహించిన జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్



రెడ్డి.శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధిపనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి మంగళవారం గోపన్ పల్లి తాండ, గోపన్ పల్లి,రాజీవ్ నగర్ లలో పర్యటించారు.బస్తీల్లో చేపట్టవలిసిన సిసి రోడ్లు, డ్రైనేజి పైప్ లైన్,వాటర్ పైప్ లైన్ ల ఏర్పాటు కు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆమె అదేశించారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అధికారులను అదేశించారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం శరత్ కుమార్,ఈ ఈ. శ్రీనివాస్, డి ఈ. విశాలాక్షి, టౌన్ ప్లానింగ్ అధికారులు రవీందర్ రావు,రమేష్, హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఏఎంఓహెచ్ నగేష్ నాయక్ ,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు, రాజు,రమేష్, నర్సింగ్,ప్రసాద్, మహేష్,గోవర్ధన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రెటరీలపై అధికారుల వేధింపులు!

### –21 మంది పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారి
### – మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ హుకుం

తాండూర్ జూన్ 11 ప్రజా జ్యోతి : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులపై ఉన్నత అధికారుల వేధింపులు ఎక్కువ అయ్యాయని పలువురు పంచాయతీ కార్యదర్శులు చర్చించుకుంటున్నట్లు వినిపిస్తుంది. ఉద్యోగం చేయాలంటే దిన దిన గండంగా మారిందని గ్రామపంచాయతీలో పనిచేసే ఉద్యోగులు అపోతున్నారు. తాండూరు మండల పరిషత్తు పరిధిలో పనిచేస్తున్న 21 మంది పంచాయతీ కార్యదర్శులకు ఏ1/ఆర్ డి /2024/ఈఎస్ టి /పిఎస్ -2 సర్కులర్ జారీ చేస్తూ ఈనెల 10న 21 మంది పంచాయతీ కార్యదర్శులకు మెమో జారీ చేసినట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ మంచినీటి సరఫరా ఏ మేరకు జరుగుతుంది. అనే అంశంపై ప్రత్యేక యాప్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ సర్వే చేయాలనే విషయాన్నీ జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు ఉన్నట్టు అందరికీ తెలిసిన విషయమే. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పాలనపరమైన పనులను పర్యవేక్షిస్తూ ప్రజలకు భారతిగా పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు దిన దిన గండంగా గడుపుతున్నట్లు కనిపిస్తుంది. ఈనెల 10 నాటికి మిషన్ భగీరథ నీటి సరఫరా అంశంపై ఇంటింటి సర్వే చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారంటూ తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్ మెమో జారిచేస్తూ పంచాయతీ కార్యదర్శులను భయభ్రాంతులకు గురి చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు. అత్యంత తక్కువ పనితనం కనబరచడంతోపాటు జిల్లా కలెక్టర్ టిసి జారీ చేసిన ఆదేశాలపై నిర్లక్ష్యం వహించారంటూ హెచ్చరిస్తూ మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలంటూ పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా ఒకేసారి 21 మంది పంచాయతీ కార్యదర్శులకు మెమోలు జారీ



చేయడం సంచలనగా మారిందని చెప్పవచ్చు ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సిందే.

# ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

### – జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, జూన్11(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతగా, అంకితభావం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కే జి బి వి వసతి గృహాలు, గురుకులాల నిర్వహణపై సంక్షేమ అధికారులు, గురుకులాల ప్రిన్సిపాల్ లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులుగా విధి నిర్వహణలో ఎన్నో మంచి పనులు చేసే అవకాశం ఉంటుందని దీన్ని సద్వినియోగం చేసుకొని మనసుకు సంతృప్తినిచ్చే విధంగా మనసు పెట్టి పనిచేయాలన్నారు. ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఎంతో డబ్బును వెచ్చిస్తుందని అయినప్పటికీ ఉత్తీర్ణత శాతం అనుకున్న స్థాయిలో లేకపోవడం దురదృష్టకరమని కలెక్టర్ అన్నారు. మనము పొందుతున్న జీతానికి న్యాయం చేస్తున్నామా? పని చేయకపోవడం వల్ల ఈ పిల్లల భవిష్యత్తు ఏంటి అనే కోణంలో ఆలోచించి వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని అధికారులకు హితవు పలికారు. వసతి గృహాల్లోని విద్యార్థుల ఉత్తీర్ణత ఈ దఫా 70 శాతానికి తగ్గకుండా పని చేయాలని ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా పోటీ పడాలని ఆయన అన్నారు. వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు విద్యార్థులు వచ్చేసరికి పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు విలువ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.





**తల్లి దండ్రుల పాత్రను పోషించాల్సింది మనమే:** జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి: దారిద్రరేఖకు దిగువనున్న ఉన్న గ్రామీణ, మధ్యతరగతి కి చెందిన అత్యంత పేద కుటుంబాల పిల్లలు వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తారని, తల్లిదండ్రుల పాత్రను పోషిస్తూ వారి బాగోగులను చూడాల్సిన బాధ్యత కూడా సంబంధిత అధికారులదేనని కలెక్టర్ అన్నారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కనీస అవసరాలైన మంచినీరు , విద్యుత్తు, టాయిలెట్స్, ఫ్యాన్లు, తలుపులు కిటికీలు ఉండే విధంగా ముందస్తుగా చూసుకోవాలని అని తెలిపారు. ఏవైనా మరమ్మతులు ఉంటే నిధుల మంజూరు కు ప్రతిపాదనలు సమర్పించినట్లయితే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వసతి గృహాల్లో సబ్జెక్టుల వారీగా ట్యూటర్లను నియామకం చేసుకొని రాజీ పడకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఉత్తీర్ణత పైన మంచి విశ్వాసాన్ని తీసుకువచ్చి మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, వెనుకబడిన కులాల అభివృద్ధి అధికారి ఉపేందర్, టిజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రీజినల్ కోఆర్డినేటర్ శారద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

### సర్వే నంబరు 111 ప్రభుత్వ భూమిగా గుర్తింపు
### కబ్జాకు గురైన భూమిలో బోర్డు ఏర్పాటు
### –ప్రభుత్వ భూములను రక్షిస్తాం –తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు

తాండూర్ జూన్ 11 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 111 కు సంబంధించిన భూమి కబ్జకు గురికావడంతో



రెవెన్యూ అధికారులు స్పందించారు . ఇట్టి సర్వే నెంబరు 111 ప్రభుత్వ భూమిగా . (1954-55) మధ్య కాలంలో ఖాస్ర పహని నుండి ప్రస్తుత రెవెన్యూ రికార్డుల వరకు ఇట్టి సర్వే నెంబరు ప్రభుత్వ భూమి గానే రెవెన్యూ రికార్డులలో ఉందని తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఇట్టి సర్వే నెంబర్ యొక్క మొత్తం విస్తీర్ణం 14 ఎకరాల 14 గుంటలు. కాగా అందులో ప్రస్తుత ఆర్డీఓ కార్యాలయం కొంత భాగం ఉండగా మరికొంత భాగం భూమి విజయ విద్యాలయ పాఠశాల నిర్మాణంతో , ఆక్రమణకు గురైందని చెప్పారు. ఇట్టి భూమిలో నుంచే ఆర్ అండ్ బి రోడ్డుతో పాటు కొన్ని ఇండ్లు నిర్మించుకున్నట్లు గుర్తించమన్నారు. తాండూరు పట్టణానికి చెందిన కాగా పసారం లలిత్, సందీప్, నిశాంక్ లతో పాటు మరికొందరు కోర్టు యొక్క మధ్యంత ఉత్తర్వుల ప్రకారం ఇట్టి భూములు ఫెన్సింగ్ వేసి బోర్డు ఏర్పాటు చేయగా అట్టి బోర్డును రెవెన్యూ శాఖ ద్వారా తొలగించి ప్రభుత్వ బోర్డున్యూ ఇట్టి భూమిలో ఏర్పాటు చేయడమైనదని




ఆర్డీవో వివరించారు . కోర్టు యొక్క అంతిమ తీర్పు వెలువడిన పిమ్మట తగు చర్య తీసుకోబడును అని సంబంధిత వ్యక్తులకు సూచనలు జారీ చేశారు. ఒకవేళ మా యొక్క ఆదేశాలను అతిక్రమించి ఇట్టి భూమిలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో తాండూరు తాహసిల్దార్ తారా సింగ్ , డిప్యూటీ తాహసిల్దార్ విజయేందర్,గిర్దావర్ బాల్ రాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

### -బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్

మౌలాలి, జూన్ 11, (ప్రజాజ్యోతి): మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రోడ్ల నిర్మాణా నికి చర్యలు తీసుకోవాల ని బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ కోరారు. స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం సికింద్రాబాద్ జోనల్ కమి షనర్ రవికుమార్ ను కలి సి వినతిపత్రం సమ ర్పిం చారు. గత పది నెలలుగా మౌలాలిలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగటం



లేదని, పలు కాలనీలలో రోడ్లు కంకర తేలి, గుంతలు పడి మరింత అధ్వాన్నంగా మారాయని తెలిపారు. న్యూ మారుతి నగర్ నుండి భరత్ నగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ కి వెళ్ళే మెయిన్ రోడ్డు, గాంధీ నగర్ మెయిన్ రోడ్డు, ద్వారకామాయి కాలనీ రోడ్లు చాలా అధ్వాన్నంగా దర్శనమిస్తున్నా యని వెల్లడించారు. దీన్ దయాళ్ నగర్ కాలనీలో ఇంకా ముంపు సమస్య పరిష్కారం కాలేదన్నారు. రోడ్డు నెంబర్ 1,2,3,4 లలో చిన్నపాటి వర్షానికే జలదిగ్బంధనంలోనే ఉంటాయని తెలిపారు. ఈ ప్రధాన సమస్యల పరి ష్కారానికి అవసరమైన నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ తన వినతి పత్రంలో కోరారు.

## కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను గుర్తించి పురోగతి దిశగా వెళ్లాలి

### – మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రి పనులను మొదలుపెట్టాలి
### – కడా అభివృద్ధి పై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి జూన్ 11(ప్రజా జ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలో కడ క్రింద చేపట్టాల్సిన పనులను గురుకుల పాఠశాలలు. కళాశాలల భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలని, విద్యుత్ శాఖ ద్వారా వ్యవసాయం మరియు



గుర్తించి పురోగతి దిశగా వెళ్ళాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి . నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొడంగల్ మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులు మొదలు పెట్టలని, ఆసుపత్రి కి వాటర్ ప్లాంట్, రెండు అంబులెన్స్ లు , జనరేటర్ తో పాటు అవసరమైన సిబ్బంది కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రోడ్లు మరియు భవనాల శాఖ, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా అవసరమైన సింగిల్, డబుల్ రోడ్లతోపాటు జిపి బిల్డింగ్స్, కమ్యూనిటీ హాల్స్, వంతెనలు అతిథి గృహం కొరకు గుర్తించిన పనులను మొదలు పెట్టాలని సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డొమెస్టిక్ అవసరాల మేరకు అవసరం మేరకు కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా కొడంగల్ నియోజకవర్గానికి అవసరమైన సాగునీరు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. పశు సంవర్ధక శాఖను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించిన డిప్లమా కళాశాల ఏర్పాటుకుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో జిల్లా స్థాయి తరహాలో అభివృద్ధిపరిచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లో పనిచేసే అధికారులందరూ పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, తాండూర్ ఆర్ డి ఓ శ్రీనివాస్ , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు గర్వంగా తలెత్తుకునేలా మోడీ సర్కార్ కృషి చేస్తుంది

### – జీడిమడ్ల హరిప్రసాద్

కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) : ప్రతి పౌరుడు గర్వంగా తలెత్తుకునేలా చేసే సత్తా ఒక మోడీ



మాత్రమే ఉందని నెహ్రూ యువకేంద్ర సంఘటన్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు జీడిమడ్ల హరిప్రసాద్ అన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన పర్వాన్ని పురస్కరించుకొని ఫతేనగర్ డివిజన్ లో ప్రజలు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ హ్యాట్రిక్ విజయం వెనుక ప్రతి ఒక్క ఓటరు ఆకాంక్ష, నమ్మకం దాగి ఉందని అన్నారు. ఇచ్చిన మాట తప్పని మోడీ సర్కార్ ప్రతి హామీని నెరవేరుస్తుందని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు గర్వంగా తలెత్తుకొని బ్రతికేలా చేసేందుకు ఏ అవకాశాన్ని వదలకుండా మోడీ సర్కార్ కృషి చేస్తుందన్నారు. ప్రతి భారతీయుడి నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందని, ఈ ఆనంద సమయాన్ని పురస్కరించుకొని ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ కి, దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములై భారత్ ను విశ్వ గురువుగా చేసే మోడీ సర్కార్ సంకల్పంలో కేబినెట్ మంత్రులుగా, కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ధరణి సమస్యలకు 10 రోజుల డెడ్ లైన్ విధించిన సీఎం రేవంత్ రెడ్డి

– ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ధరణి సమస్యల పరిష్కారానికి 10 రోజుల డెడ్ లైన్ ను సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఆదేశించినప్పటికీ లక్షకు పైగా ఫైల్స్ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. మార్చి ఒకటి నుంచి 17 వరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ద్వారా ధరణి సమస్యల అర్జీలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ వారు తగు చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా స్పెషల్ డ్రైవ్ ఆపి సామాన్య పద్ధతిలోని ఫైల్స్ పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ అవి జరగలేదన్నారు. మే 13 పోలింగ్ తర్వాత రెవిన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి జూన్ 4 లోపు ధరణి సమస్యలన్నీ పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు కాని ఆ విషయం బయటకు రాకుండా రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇవన్నీ సీఎం దృష్టికి వెళ్ల నందున 10 రోజుల్లో ధరణి సమస్యలను పరిష్కరించాలని డెడ్ లైన్ విధించి ఆ లోపు ధరణి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. రెవిన్యూ అధికారులు ఇలా ప్రభుత్వ ఆదేశాలను ఎందుకు పాటిస్తాలేరని ధరణి బాధితులు అడుగుతున్నారని తెలిపారు. ధరణి ప్రోగ్రాం ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద కుట్రతో ఏర్పాటు చేసింది అన్నారు. దాంతో మన రెవెన్యూ డిపార్ట్మెంట్ పెద్ద అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉన్నవారు వేల ఎకరాల భూములను గుంజుకునే ప్రయత్నం చేశారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం యాక్ట్ 2020 ద్వారా పాత ఆర్ఓఆర్ యాక్ట్ 1971 ని రద్దు చేసిందన్నారు. ధరణి అనే పోర్టల్ పద్ధతి ద్వారా లేనిపోని సమస్యలు సృష్టించి 22 లక్షల ఎకరాల భూములను సమస్య ఆత్మకంగా తయారు చేశారన్నారు. 2023 జూన్ 10 న కరీంనగర్ లో ధరణి ఒక చీడ పీడ అనే సదస్సును ఏర్పాటు చేసి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజలకు ఒక పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత అధికారులు ప్రభుత్వం ని కి సహకరించడం లేదన్నారు. కనుక పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాసంఘాలు, రెవెన్యూ అధికారులపై, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ల పై తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఇప్పటి అయిన ధరణి సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని ప్రజామిత్ర డిమాండ్ చేస్తుందన్నారు. రానున్న పరిణామాలకు రెవిన్యూ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ 4 సంవత్సరాల కాలంలో 100 ల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ధరణి సమస్యలకు పరిష్కారం చూపించాలని కొరివి వేణుగోపాల్ కోరారు. ఈ మీడియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య, బాపు రెడ్డి , రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవం

– 4 ధర్మాలతో పాటు ఐదో ధర్మాన్ని ఆచరించండి – ఐదో ధర్మమే సమాజదేవోభవ

– సమాజంలో అనేక సమస్యలున్నాయి..మంచి చేయడమే పుణ్యం

– దేవాలయం అంటే స్ఫూర్తి కేంద్రం – భారతీయ సంస్కృతి శ్రేష్టమైంది

– వార్షికోత్సవ వేడుకల్లో భక్తులతో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ అనంత నాగేంద్ర స్వామి దేవత మూర్తులతో కొలువైన దివ్య, మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ (14) వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు మంగళవారం రోజున శ్రీశ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 4:30 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంత నాగేంద్ర స్వామి వారికి జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యా వాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా జగద్గురువు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి అనుగ్రహ భాషణం చేశారు. దేవాలయం అంటేనే స్ఫూర్తి కేంద్రం లాంటివన్నారు. ప్రతి ఒక్కరూ పెద్ద దేవాలయాలనే కాకుండా చిన్నచిన్న దేవాలయాలను కూడా సందర్శించి, ఆ దేవాలయాల అభివృద్ధి కోసం తోచిన సహాయం చేయాలన్నారు. మనం ఆచరించే నాలుగు ధర్మాలతో పాటు ఐదో ధర్మాన్ని కూడా ఆచరించాలని, ఆ ఐదో ధర్మమే సమాజదేవోభవ అని చెప్పారు. సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం మన వంతు కృషి చేసి మంచి చేయగలిగితే పుణ్యమవుతుందన్నారు. భారతీయ సంస్కృతి శ్రేష్టమైందని, ఆచారాలు, సాంప్రదాయాలు ఎంతో విశిష్టత కలిగినవన్నారు. అందుకే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలు కూడా ఆచరిస్తున్నాయన్నారు. మన సంస్కృతి ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## మిషన్ భగీరథ మంచినీటి నల్లాల సర్వేను గ్రామాలలో అంగన్వాడీలకు అప్పగించడంపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచించాలి



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడి టీచర్లకు గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ మంచినీళ్ల నల్లా కలెక్షన్ల సర్వే చేసి ప్రభుత్వ యాప్ ద్వారా రోజువారి డేటాను ప్రభుత్వానికి ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లకు ఆదేశాలు జారీ చేసి వారితో సర్వేలు చేయించడం సరైనది కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనిక్కి తీసుకోవాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టేకుమల్ల సమ్మయ్య అధికారులను కోరారు. క్షేత్ర స్థాయిలో ఆచరణకు సాధ్యం కానీ సర్వేలను అంగన్వాడీల కు అప్పగించి వారిపై పని భారాన్ని మోపడం వల్ల ఉపయోగం ఉండదని ఎవరు చేసే పని వారే చేయాలని ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో చేయించాలన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కొరకు బడిబాట,పూర్వ విద్య, ప్రీస్కూల్ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంటే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన జిల్లాలో కలెక్టర్ అంగన్వాడీ లను ఇతర పనుల సర్వేలు చేయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. మరోపక్క ఐసిడిఎస్ ద్వారా నిత్యం ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సహించే విధంగా ఉండాలి తప్ప అంగన్వాడీ కేంద్రాలు కుంటుపడే విధంగా నిర్ణయాలు తీసుకోరాడని హితువు పలికారు. జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న క్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయకుండా అంగన్వాడీ టీచర్లతో మిషన్ భగీరథ నల్లాల సర్వే చేయించడం సరైనది కాదని ఆక్రోసం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు అంగీన్వాడీ లను వెంటనే మిషన్ భగీరథ సర్వేలను చేసి కార్యక్రమాన్ని నిలిపి వేయాలని, అలాగే జిల్లాలో మిషన్ భగీరథ మంచినీటి నల్లాలు ఏ గ్రామంలో కూడా పైపులు పగిలిపోయినవి ఎక్కడ కూడా నల్లాల ద్వారా మంచినీరు రానినటువంటి పరిస్థితి ఉన్నదనే విషయం పై ముందుగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ నల్లాలు ఎన్ని గ్రామాలకు మంచినీళ్ల సౌకర్యం ఉన్నదా లేదా అని గ్రామ కార్యదర్శుల ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అంగన్వాడీలటీచర్ల కు ఐసిడిఎస్ పనులను పక్కకు ఉంచి మిషన్ భగీరథ పనుల సర్వేలను పూర్తిగా నిలిపివేసి కేంద్రాలకు పిల్లలు వచ్చే విధంగా ప్రోత్సహించి ఐసిడిఎస్ పనులను మాత్రమే అప్పగించాలని సమ్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆధునిక సాంకేతికపై విద్యార్థుల అవగాహన పెంచుకోవాలి

– మంథని జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి

**రామగిరి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగినట్టుగా విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటెక్స్‌తోపాటు డేటాసైన్స్ వంటి ఆధునిక సాంకేతికపై విద్యార్థుల పూర్తి అవగాహన పెంచుకోవాలనీ ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. మంథని జేఎన్టీయూహెచ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఆవిష్కృత్ 2024 ఫెస్ట్ నీ మంగళవారం ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే టెక్ ఫెస్ట్ లో ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కూడా పాల్గొననున్నారు. టెక్నికల్ ఈవెంట్స్లో మోడల్ మేకింగ్, పిపిటి, డ్రోన్ అసెంబ్లింగ్, సర్వేయింగ్, కాంక్రీట్ డిజైన్, ప్రాజెక్టు ఎక్స్పో, స్క్రంబుల్డ్ కోడ్, కోడ్ కింగ్, రిలే కోడ్, మేజ సిల్వర్, టెక్ట్నానింగ్ మెమ్స్, సబస్టేషన్ ఎక్స్పో, ఎక్స్ ప్లోరింగ్, క్విజ్, మైన్ ఎక్స్పోరియా, జియో ఓరియల్, ప్రహలిక, ఫ్రాన్స్టోటర్ లాంటివి విద్యార్థులు ఏర్పాటు చేశారు. నాన్ టెక్నికల్లో టగ్ ఆఫ్ వార్, సాంగ్ డెడికేషన్, స్టాండ్ అవుట్, షూటింగ్ మానియా, ఫిష్ స్పా, ఎస్కేప్ రూం, స్నేక్ అండ్ లాడర్, రోజ్ డెడ్కేషన్లతో అలరించారు. ఇఇఇ విభాగ అధిపతి ఆర్ దుర్గారావ్ కార్యక్రమానికి కన్వీనర్గా వ్యవహరిస్తుండగా మైనింగ్ విభాగ అధిపతి శర్మ, డిఇఇ సతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

– ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**రామగిరి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, మళ్లీ ఎగ్జామ్ నిర్వహించాలని ఆర్టీఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14వ తేదీన రావాల్సిన నీట్ ఈ ఫలితాలను ఎన్నికల రిజల్ట్స్ రోజున హడావిడిగా విడుదల చేశారని ఆరోపించారు. నీట్లో ఆల్ ఇండియా స్థాయిలో 67 మంది ఫస్ట్ ర్యాంక్ సాధించారని, వారిలో మొత్తం 720 గాను 719, 718 మార్కులు సాధించారని, నీట్ చరిత్రలో ఇలాంటి ఫలితాలు ఎప్పుడు రాలేదన్నారు. అంతేగాకుండా ఒకే సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకులు సాధించారని, ఎగ్జామ్ నిర్వహణలో జరిగిన లోపాలకు ఇదే నిదర్శనమన్నారు. టెక్నికల్ సమస్యల వలన పరీక్షను లేట్గా నిర్వహించి, నిర్ణీత సమయంలోనే పరీక్ష ముగించారని, దీంతో సమయం కోల్పోయిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారని పేర్కొన్నారు. హడావిడిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ బాధిత విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలుపుతామని ప్రకటించారని, దీనివలన మెరిట్ స్టూడెంట్స్ తీవ్రంగా నష్టపోయారన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తున్న ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పై సీబీఐ విచారణ జరిపించాలని లేకుంటే ఆర్టీఐ ఇండియా నేతృత్వంలో ఆందోళనలు చేపడుతామని చంటి ముదిరాజ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజు, నమిండ్ల హరీష్, సాదబోయిన రాజు, అక్కెల్లి పవన్ కళ్యాణ్, కార్తీక్, ప్రవీణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన సదస్సు

● బాలవికాస ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ వసంత





**జమ్మికుంట, జూన్11( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో బాలవికస సంస్థ ఆధ్వర్యంలో అమెజాన్ వారి ఆర్థిక సహాయం తో మహిళలకు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి బాలవికాస సంస్థ ప్రతినిధి ప్రాజెక్టు కోఆర్డినేటర్ దోవరి వసంత హాజరై మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబ సంరక్షణకు ముఖ్యమని దానికోసం బుతుస్త్రవంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు...మహిళలు బాగుంటేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని అన్నారు.. మహిళలకు నెలసరి సమయంలో ప్యాడ్స్ ఉపయోగించడం వల్ల క్యాన్సర్ తో పాటు రకరకాల వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు.. పైగా ఇవి భూమి లో కరగడానికి అనేక సంవత్సరాలు పడుతుందని, అలకాదని కాల్చితే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. నెలసారి ప్యాడ్స్ ఉపయోగించడం ద్వారా మహిళల ఆరోగ్యానికే కాదు. పర్యావరణానికి కూడా ప్రమాదమన్నారు. మారుమన్న కాలానికి అనుగుణంగా బుతుస్రాను సంబంధమైన అంఅలవాట్లు మార్చుకోవాలన్నారు. మెనుస్ట్రువల్ కప్స్ ఆరోగ్యానికి మంచిదన్నారు. ఇది సుక్షతం, ఆరోగ్యమని నెలనెలా ఫ్యాడ్స్ కొనాల్సిన అవసరం లేదన్నారు... మహిళల ఆరోగ్యం, డబ్బు, పర్యావరణానికి ముప్పు లేకుండా ఉండేందుకు ఈ నాలుగు అంశాలను దృష్టిలో ఉంచుకొని మెనుస్ట్రువల్ కప్స్ ఉపయోగించుకోవాలని సూచించారు.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని సూచించారు..అనంతరం సమావేశానికి హాజరైన150 మంది మహిళలకు మెనుస్ట్రువల్ కప్పులను అందించారు..ఈ కార్యక్రమంలో బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాల వికాస కోఆర్డినేటర్స్ సుమలత,స్వాతి, కెవికె శాస్త్రవేత్త ప్రశాంతి తో పాటు మహిళలు పాల్గొన్నారు..

# బేగంపేటలో బడిబాట



**రామగిరి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** బేగంపేట గ్రామ అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారాంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడీ టీచర్లు కొండ్ర సుమత, రాచర్ల సరోజ న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన రాపర్తి ప్రసాద్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా నియమితులైన నేపథ్యంలో మంగళవారం రోజున బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించగలిగారన్నారు .



# కార్మికుల కల నెరవేరి

– రైస్ మిల్లు ఆపరేటర్లకు పెరిగిన వేతనం

**సుల్తానాబాద్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ కు సిఐటియు కార్మికుల మధ్యన గత రెండు మాసాలుగా,ఫలు దఫాలుగా జరిగిన చర్చల మంగళవారం వేతన ఒప్పందం జరిగాయి, ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న వేతనంపై నెలకు 2500 రూపాయలు ప్రతి ఆపరేటర్లకు పెంచాలని, గతంలో ఉన్న బోనస్, పి,ఎఫ్, సర్వీస్ పే, బట్టలు, తదితరములు యధావిధిగా కొనసాగించాలని, ఈ ఒప్పందం తేదీ 17 మే 2024 నుండి 17 మే 16 మే 2026 వరకు రెండు సంవత్సరాలు అమలులో ఉంటుందని ఒప్పందం జరిగాయి ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తాండ్ర అంజయ్య, నౌండ్ల బ్రహ్మచారి, ఓనర్స్ అసోసియేషన్. జిల్లా అధ్యక్షులు. తిరుపతి రెడ్డి. అసోసియేషన్ అధ్యక్షులు. ఎర్రవెల్లి పురుషోత్తమరావు. కార్యదర్శి. విజయ్ పాల్ రెడ్డి. కేశవరావు. రమేష్. సత్తయ్య. అర్జున్ రావు. గోపాల్ రావు. శ్రీనివాసరెడ్డి. ప్రసాద్. రైస్ మిల్ ఆపరేటర్స్ పాల్గొన్నారు


## పదోన్నతి పొందిన సింగరేణి అధికారులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



**రామగిరి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :** ఆర్జీ–3 జీఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, పదోన్నతి పొందిన సింగరేణి అధికారులను సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం సన్మానించారు. పి ఎలీషా గారు ఆర్జీ–3 ఇ%డ%ఎం గా విధులు నిర్వహిస్తు, జీఏంగా పదోన్నతి పొంది కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ పై వెళ్తున్న పి.ఎలీషా నీ, డివైపిఎం నుండి పర్సనల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన మారుతి లను జీఎం కార్యాలయంలో శాలువా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమ్మారి శ్రీనివాస్, డైరెక్టర్స్ గంట వెంకటరమణారెడ్డి, గడ్డం శ్రావణ్ కుమార్, టీ.వీ.సురేష్ బాబు, తీగల శ్రీధర్, రమ్య రెడ్డి, సుధా పాల్గొన్నారు

## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యతీసుకోవాలి

– సీపీఐ నాయకుల డిమాండ్



**కోటగిరి జూన్ 11 (ప్రజాజ్యోతి) :** కోటగిరి మండల కేంద్రంలో జర్నలిస్ట్ కాలనీ లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేపడుతూ తున్న వ్యక్తి పై చర్య తీసుకోగలరని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోటగిరి తాసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పేరుతో కాంట్రాక్టర్ ధనవంతుడైన శ్రీనివాస్ రావు అనే వ్యక్తి రాజకీయ బలంతో దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించు కుంటున్నాడు దీనివలన నిజమైన నిరుపేదలు ఇళ్ల స్థలాలు కోల్పోతున్నారని లక్షలాది రూపాయలకు ఇల్లును అమ్ముకొని దర్జాగా జీవిస్తున్నారని అసలైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న కాంట్రాక్టర్ పై రెవిన్యూ అధికారులు పూర్తి విచారణ జరిపించి ఆక్రమించుకుని ఇల్లు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ పై చట్టరీత్య చర్య తీసుకొని ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిజమైన నిరుపేదలకు ఇవ్వాలని లేనియెడల దశలవారికి దఫళ వారీగా ఉద్యమాలు చేపడతామని సిపిఐ డిమాండ్ చేసింది కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్, ఎన్ గోపి, దుబాయ్ సాయిలు, సున్నం పురుషోత్తం, వై దత్తు, శంకర్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకంలో అవకతవకలు పై విచారణ ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 11, ప్రజాజ్యోతి
ప్రభుత్వ వైద్య కళాశాల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల మంజూరు అయిన (73) అవుట్సోర్సింగ్ నియామకాల లో అవుకతవుకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ఉపాధి కల్పనా అధికారిని



వేల్పుల విజేత మంగళవారం విచారణ ప్రారంభించారు. జిల్లా వైద్య కళాశాల ను సందర్శించి ఎన్ని పోస్టులు మంజూరయ్యాయి, ఎందరు నమోదు చేసుకున్నారు, ఎందరు అర్హత సాధించారు, ఎంతమంది ఉద్యోగాలు పొంది అక్కడ విధులు నిర్వహిస్తున్నారు అని తదితర వివరాల గురించి లక్ష్మణ రావు, ప్రిన్సిపల్ , జిల్లా వైద్య కళాశాల, భద్రాద్రి కొత్తగూడెం వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. ఇట్టి విచారణను సత్వరమే పూర్తి చేసి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ అందజేస్తానని తెలియజేశారు. ఇట్టి పోస్టులు పూర్తిగా ప్రతిభ ఆధారంగానే నియామకం చేయాలని, ఎటువంటి పైకం అయినా తీసుకుని నియామకం చేశారని తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జూన్ 11, ప్రజాజ్యోతి
మొర్రేడు రెండవ వంతెన నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. పనుల జాప్యం వలన స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ సీపీఐ నాయకులు లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు తెలిపారు. సందర్భంగా కూణంనేని మాట్లాడుతూ వంతెనకు



ఇరుపక్కల సర్వీస్ రోడ్ నిర్మించాలని, డ్రెయిన్స్ నిర్మించాలని, రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు పోల్స్ ని తొలగించాలని ఈ పనులన్నీ రేపటి నుండి ప్రారంభించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. సర్వీస్ రోడ్లు 7 మీటర్లకు తగ్గకుండా ఉండాలని ఈ పనులు పూర్తయిన తర్వాతనే రెండవ వంతెన మీద వాహనాలు వెళ్లే విధంగా ఉండాలని అప్పటివరకు రెండవ వంతెన మీద వాహనాలు వెళ్లకుండా నిలిపివేయాలని ముర్రేడు రెండవ వంతెన మీద ఫుట్పాతులు నిర్మించాలని సర్వీస్ రోడ్డు ని మసీదు కాంప్లెక్స్ వరకు పెంచి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అధికారులు యుగంధర్, శైలజ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఖాజా గౌస్ కు ఘన సన్మానం

ఇల్లందు, జూన్ 11, ప్రజాజ్యోతి:
పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పంజాబ్ రాష్ట్రానికి కో అబ్జర్వర్ గా నియమితులై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేసిన యండి ఖాజ



గౌస్ మొహీనుద్దీన్ ను మంగళవారం జేకే ఓసిలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ త్యాగరాజన్, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. మొదటి నుంచి కాంగ్రెస్, ఐఎన్టియుసిలో కొనసాగుతున్నందున పార్టీ పంజాబ్ ఎన్నికల బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. లూదియనాలో అమరేందర్ సింగ్ రాజా, చండిఘడ్ లో మనిష్ తివారి అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు ఖాజా గౌస్ కృషి ఎంతో ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు మహబూబ్, ఐఎన్టియుసి నాయకులు పడిదల నవీన్, గోచికొండ సత్యనారాయణ, కళ్లెం కోటి రెడ్డి, మేకల రమేష్, పాలెపు సత్యనారాయణ, అన్వర్, ఇమామ్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన

భద్రాచలం,జూన్ 11, ప్రజాజ్యోతి.
స్థానిక గర్ల్స్ హై స్కూలు భద్రాచలం నందు రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి గారి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భద్రాచలం మరియు లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్



వారి సంయుక్తం నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవ్ గారు రావటం జరిగింది వాసుదేవ్ గారు మాట్లాడుతూ భద్రాచలం క్లబ్ ఏజెన్సీ ప్రాంతంలో అనేక మంచి కార్యక్రమాలు చేస్తోంది దానిలో భాగం గానే 8 లక్షలతో ఈరోజు ఈ టాయిలెట్ బ్లాక్ నిర్మించటం జరుగుతోంది అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమ,ప్రోగ్రాం చైర్మన్ మునికేశవ్ కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు,బ్రహ్మ రెడ్డి,జకరయ్య, నాగేశ్వరరావు,వసంతరావు ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ మరియూ,అజీమ్, భద్రం,వంద వాసు, వరలక్ష్మి, విక్టోరియా, సీతారామరాజు, చలపతి, హర్షద్, బిల్డర్ ఆంజనేయులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వారసులకు తీపి కబురు

**డిపెండెంట్ల వయో పరిమితి 40 ఏళ్లకు పెంపు**

**లబ్ధి పొందనున్న 300 మంది నిరుద్యోగులు**

**2018 మార్చి నుండి వర్తింపు**

**సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్ బలరామ్**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 11, ప్రజాజ్యోతి
సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా వయో పరిమితి నిబంధన వల్ల వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ విషయంపై కూలంకశంగా చర్చించి సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుండి ఈ గరిష్ట వయోపరిమితి సడలింపు స్కీంను వర్తింపజేస్తున్నామని తెలియజేశారు. దీనివల్ల 2018 నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరనుందన్నారు. అలాగే రానున్న రోజుల్లోనూ మరింత మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గరిష్ట వయో పరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసం దొంగ ధ్రువీకరణ పత్రాలతో తప్పుడు మార్గాలను ఆశ్రయించడం జరుగుతోందని.. దాని వల్ల



విజిలెన్స్ కేసులను ఎదుర్కోవడంతోపాటు వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ను కోల్పోతున్నారని. వయో పరిమితి పెంపు వల్ల తప్పుడు మార్గాలను ఆశ్రయించబోరని పేర్కొన్నారు. పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సింగరేణి సంస్థలో పనిచేస్తూ ఎవరైనా కార్మికుడు లేదా ఉద్యోగి మృతి చెందినట్లయితే ఆయన స్థానంలో అతని వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తుంటారు. అలాగే అనారోగ్య కారణాల రీత్యా ఉద్యోగానికి అనర్హులుగా మెడికల్ బోర్డు ప్రకటించిన కార్మికుల వారసులకు కూడా సింగరేణి సంస్థ బదిలీ వర్కర్ గా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది . అయితే ఈ రెండు విభాగాల్లోనూ వారసుల కనిష్ట వయసు 18 సంవత్సరాలుగాను గరిష్ట వయసు 35 సంవత్సరాలుగా పేర్కొనడం జరిగింది. కరోనా సమయంలో దాదాపు రెండేళ్లపాటు మెడికల్ బోర్డు నిర్వహించని కారణంగా కొంతమంది వారసులు గరిష్ట వయోపరిమితిని దాటిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు డిపెండెంట్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుండి 40 ఏళ్లకు పెంచాలని ఎంతోకాలంగా యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. కొంతమంది కార్మికులు మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయినప్పటికీ. వారి వారసుల వయసు 35 సంవత్సరాలు దాటడంతో ఉద్యోగం పొందే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితి కొన్ని కుటుంబాలలో చోటు చేసుకోవడంతో, ఆ కుటుంబాల వారసులకు ఉద్యోగం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇటీవల హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో 441 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సభా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గరిష్ట వయోపరిమితి 40 ఏళ్లకు పెంచాలని, కార్మికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సింగరేణి యాజమాన్యంతో జరిగిన సమీక్ష సమావేశాల్లో ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం గరిష్ట వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు సోమవారం సాయంత్రం విడుదల చేయడం జరిగింది.

**అర్హులకు వెంటనే ఉద్యోగాలు : సి అండ్ ఎండీ ఎన్. బలరామ్**

40 ఏళ్లకు సవరించబడిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్



పేర్కొన్నారు. 2018 , మార్చి 9వ తేదీ నుండి ఈ స్కీం అమల్లోకి వస్తుందన్నారు. దీనికోసం సంబంధిత ఏరియాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తం సొమ్ము తీసుకున్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పొందినవారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు పాత గరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందలేని, ఎటువంటి సెటిల్మెంట్ జరగని కేసులకు మాత్రమే ఈ కొత్త స్కీం అమలవుతుందని పేర్కొన్నారు.

**కార్మికులు, కార్మిక సంఘాల హర్షం**

తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గరిష్ట వయోపరిమితి పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించినందుకు సింగరేణి కార్మికులు తమ హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజా పాలనలో కూడా అనేకమంది ఈ విషయంపై దరఖాస్తు పెట్టుకున్నామని, తమ విజ్ఞప్తులను మన్నించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా దీనిపై తమ హర్షం ప్రకటించారు.

## భద్రాచలం ఏజెన్సీ ఆదివాసి గ్రామాలలో మొదలైన భూమి పండుగ సందడి

భద్రాచలం,జూన్ 11, ప్రజాజ్యోతి.
తరతరాలుగా ఆదివాసీలు అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్న భూమి పండుగ రానే రావడంతో ఒక్కసారిగా గిరిజన గ్రామాలలో





పండుగ వాతావరణం నెలకొంది.ప్రతి ఏటా తొలకరి వానలు ప్రారంభమవుగానే వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు గ్రామస్తులంతా ఎంతో విశ్వాసంగా కొలిచే గ్రామ దేవతలకు అంతే భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి , తమ వ్యవసాయ క్షేత్రాలలో భూమి పూజ చేయడం ఇక్కడ ఆనవాయితీ.వ్యవసాయ ఆధారిత గిరిజన గ్రామాల ప్రజలు గత నాలుగు నెలలుగా పనులు లేకపోవటంతో, ఆర్థిక వెసులుబాటు లేక అనేక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా వర్షాలు ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న ఆదివాసి రైతు కూలీలు.ఇక ప్రతి ఏటా వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు తాము పండించే పంటలు విస్తారంగా పండి, మంచి దిగుబడి వచ్చి, తమ పల్లెలు పచ్చగా ఉండాలని వేడుకుంటూ పల్లెల్లో ఉన్న ఆదివాసీలంతా కలిసి భూమి పండుగ నిర్వహిస్తూ ఉంటారు.. ఈ నేపథ్యంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని గిరిజన గ్రామాలలో తాము అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, తమ గ్రామాలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తారు. యాటపోతులను, కోళ్లను కోసి విందు చేసుకుంటారు.ఇందుకుగాను వాళ్ళ గ్రామాల వెంబడి ఉన్న రహదారుల పైకి వచ్చి ఆటపాటలతో వాహనదారులను అలరిస్తూ వారి వద్ద నుంచి కానుకలను పొందుతూ, వారికి ఆశీర్వచనాలు అందజేస్తూ ఉండడం విశేషం.ఏది ఏమైనా వ్యవసాయ పనులనే జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్న ఆదివాసీలకు, తొలకరి జల్లు పడగానే తమ బ్రతుకులు చిగురించినట్లుగా భావించే అమాయక ఆదివాసీల మోములో చిరునవ్వులు వెదజల్లుతున్నాయనే చెప్పవచ్చు.

## సత్తుపల్లి ఆర్టీసీ సేవలు అభినందనీయం

### మజ్జిగ ముగింపు సభలో రూరల్ సీఐ వెంకటేష్

### దాతలకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

కల్లూరు జూన్ 11(ప్రజా జ్యోతి): ప్రయాణికులకు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది అందిస్తున్న సేవలు సేవలు అభినందనీయమని సత్తుపల్లి రూరల్ సీఐ వెంకటేష్





అన్నారు.సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్ నందు వేసవిలో ప్రయాణికులకు 70 రోజులపాటు దాతల సహకారంతో అందించిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రయాణికుల ఆరోగ్యమే ముఖ్యమని భావించి వేసవిలో 70 రోజులపాటు కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ,ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ,కూలింగ్ మినరల్ వాటర్ అందించడం చాలా గొప్ప విషయమని డిపో మేనేజర్ యు రాజలక్ష్మి సేవలు మరువలేనివి అని అన్నారు. ఏ కార్యక్రమం ఐనా కల్లూరులో ఆర్టీసీ ఆధ్వర్యంలో చేపట్టినా దాతలు ముందుకు వచ్చి విజయవంతం చేయడం చాలా ఆనందకరంగా ఉందని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు.దాతలు అందిస్తున్న సహకారం సత్తుపల్లి డిపో మరువలేనిది అని ఆమె పేర్కొన్నారు. మూడు నెలలపాటు కూలింగ్ మినరల్ వాటర్ అందించిన ఆళ్లకుంట నరసింహారావు ను దుస్సాలుతో ఈ సందర్భంగా సత్కరించారు.అనంతరం విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావును లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.70 రోజులు పాటు నిర్విరామంగా ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన దాతల సేవలను వారు కొనియాడారు. గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్లూరు బస్టాండులో ప్రతి వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ఉచితంగా మజ్జిగ పంపిణీ, కూలింగ్ మినరల్ వాటర్,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్న సత్తుపల్లి డిపో అధికారులను, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి. చందర్రావు,మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు లు అభినందించారు. చివరి రోజు కల్లూరు గ్రామపంచాయతీ వారు ప్రయాణికులందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో కృష్ణారావు,పంచాయతీ అధికారి,ఎల్ డి సి శామ్యూల్, నాయకులు ఆళ్లకుంట నరసింహా రావు, ధారా రంగా, ఉస్మాన్,త్రినాధ్,రాము యాదవ్,రుక్మిణి,దామాల సురేష్,బైర్ల కాంతారావు,దార్ల నరసింహారావు,ఆర్ఎంపి వైద్యులు రాజు,కిషోర్,లైన్స్ క్లబ్ చలువాది.నగేష్, నాగేంద్రబాబు.తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి డొంకెన రవీందర్ రాజీనామా

కారేపల్లి,జూన్ 11,ప్రజాజ్యోతి:
బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆ పార్టీ నాయకులు డొంకెన రవీందర్ తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి మండలంలో క్రియాశీలకమైన పాత్రను పోషించిన ఆ పార్టీ నాయకులు రవీందర్ వ్యక్తిగత కారణాలతో బిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.పార్టీ కార్యకలాపాలలో తనకు సహకరించిన మండల ప్రజలకు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## అక్రమార్కుల అవినీతిపై ఉక్కు పాదం

### తామర చెరువు కట్ట పై నిర్మించిన ఫ్రీడమ్ పార్క్ పనుల్లో 3 కోట్ల అవినీతి
### కబ్జాకు గురైన భూములను వెలికి తీసి అక్రమార్కుల తాటతీస్తా.
### విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపిస్తా...
### ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

సత్తుపల్లి జూన్11 ప్రజా జ్యోతి.. ఆర్. సి.
ప్రజలకు ఆహ్లాదం పంచమని ప్రభుత్వం నిధులు ఇస్తే... వాటిని దుర్వినియోగం చేసి సుమారు 3 కోట్ల రూపాయలు అవినీతికి గురి అయ్యాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం అయ్యగారిపేట శివారులో గల తామరచెరువును జల వనరుల అధికారులు, తాసిల్దార్ , మున్సిపల్ కమిషనర్ ,రైతులు సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు



కట్టపై నిర్మించిన ఫ్రీడమ్ పార్క్ ను పరిశీలించారు సిమెంట్ అనేది లేకుండా పనులు చేశారని కనీసం టైల్స్ కింద సిమెంట్ లేకుండా కేవలం మట్టితోనే నిర్మించిన వైనం ప్రజలకు కళ్ళ కట్టినట్లుగా కనిపిస్తున్నది. తామరచెరువుపై ఫ్రీడం పార్క్ నిర్మించి 18 నెలలు కావచ్చిందని కనీసం నిర్మాణ పనుల్లో ఏమాత్రం నాణ్యత లేదని డబ్బు కోసమే పనులు చేశారని నాసిరకం తూము నిర్మించినారని... నిమజ్జనం చేసే ప్రాంతంలో మెట్లు నాసిరకంగా ఉన్నాయని , పార్క్ నిర్మాణ పనులు కూడా పూర్తి అవకుండా బిల్లులు తీసుకున్నారని వీటిపై విజిలెన్స్ ఎంక్వైరీ పెట్టి విచారణ జరిపిస్తామన్నారు. దీనిలో భాగంగా అధికారులు రైతులతో కలిసి పట్టణంలోని వేశ్యకాంతల చెరువు, తామర చెరువు, గాడిదల వాగు ను పరిశీలించిన ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే టైం కబ్జాలకు గురైన చెరువుల పరివాహక ప్రాంతాలను ఇతర భూములను వెలికి తీసి దీనికి సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని మా ప్రభుత్వంలో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తానని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు కమల్ పాషా దోమ ఆనంద్ కొప్పుల నరేందర్ రెడ్డి గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి పింగళి సామేలు రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డే తులసమ్మ మృతదేహానికి నాయకుల ఘన నివాళి.

కారేపల్లి,జూన్11,ప్రజాజ్యోతి :
సింగరేణి మండల మాజీ ఎంపిపి, జడ్పీటిసి ,వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ విశ్వనాథపల్లి గ్రామ నివాసి ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే



తులసమ్మ (90) విశ్వనాథపల్లి గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.తులసమ్మ మృత దేహానికి ముత్యాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ అడ్డగొడ ఐల్లయ్య పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అజ్మీరా వీరన్న,తాతా వెంకటేశ్వర్లు పాల్గొనగా, సమాచారం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడాయా రాములు నాయక్ , ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ ముత్యాల వెంకట అప్పారావు ను ఫోన్లో పరామర్శించారు.

## చిరు వ్యాపారస్తులు భీమా సౌకర్యం ఖచ్చితంగా కలిగివుండాలి

అధైర్యపడవద్దు అండగా ఉంటాం

మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 11(ప్రజా జ్యోతి): చిరు వ్యాపారాలు ఎలాంటి అధైర్యపడవద్దని అండగా ఉంటామని..ఖచ్చితంగా భీమా సౌకర్యం ఖచ్చితంగా కలిగివుండాలని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం మాతాశిశు సంరక్షణ హాస్పిటల్ ముందు ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కొమ్ములక్ష్మి



చిరువ్యాపారం ఏర్పాటు చేసుకొని జీవనాధారం కొనసాగిస్తుంది.ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమయి నష్టం వాటిల్లిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో చిరువ్యాపారస్తులు ఖచ్చితంగా భీమసౌకర్యం కలిగి వుండాలని సూచించారు.నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్,విజయ్ కుమార్, నందిమల్లఅశోక్, తిరుమల్, గంధపరంజ్యోతి, నీలస్వామీ, సూర్యవంశం.గిరి, మురళీ సాగర్, స్టార్.రహీమ్, బాలరాజు నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర సమాచార, ప్రసారశాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అశ్వనీ వైష్ణవ్

ప్రభుత్వం ప్రజాసేవకే అంకితమై ఉంది, పేదల సంక్షేమానికే మొదటి కేబినెట్ నిర్ణయం తీసుకుంది: అశ్వనీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జూన్ 11(ప్రజా జ్యోతి): కేంద్ర సమాచార, ప్రసార శాఖా మంత్రిగా అశ్వనీ వైష్ణవ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై ఉ



ందని అన్నారు. నిన్న జరిగిన మొదటి కేబినెట్ సమావేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి తీసుకున్న నిర్ణయం పేదల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనం అన్నారు. దేశ ప్రజలకు తమ ప్రభుత్వం నిరంతరం సేవ చేస్తూనే ఉంటుందని అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు మంత్రిత్వ శాఖకు అనుబంధంగా పనిచేసే మీడియా యూనిట్లు, ఇతర ప్రభుత్వ అధికారులు మంత్రి వైష్ణవ్ కు స్వాగతం పలికారు.

## థాపర్ డీమ్డ్ యూనివర్శిటీలో 2024 బీఈ, బీటెక్ ప్రవేశ ప్రకటన

– వివరాలు వెల్లడించిన డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్

హైదరాబాద్, (ప్రజాజ్యోతి ): థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్శిటీ) లో బీఈ, బీటెక్ అడ్మిషన్స్ 2024 కోసం

THAPAR INSTITUTE
OF ENGINEERING & TECHNOLOGY
(Deemed to be University)

దరఖాస్తులను ఆహ్వానిస్తోందని డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఈఈ మెయిన్ 2024లో ఆల్ ఇండియా ర్యాంక్ తో పాటు గ్రేడ్ 12వ పిసిఎం మెరిట్‌లను పరిగణనలోకి తీసుకుని అడ్మిషన్లు ఇవ్వబడతాయని, లాటరల్ ఎంట్రీ అడ్మిషన్‌ను డిప్లొమా హోల్డర్లు 10వ తరగతి తర్వాత మూడేళ్ల వ్యవధితో లేదా గ్రేడ్ 12వ తరగతి తర్వాత రెండేళ్ల డిప్లొమాతో కనీసం అరవై శాతం (ఎస్సి,ఎస్టీ యాభై ఐదు శాతం ) పొందగలరని పేర్కొన్నారు. ఈ సంస్థ వివిధ శాఖలలో 3,000 కంటే ఎక్కువ సీట్లను అందిస్తుందని, ఆరు దశాబ్దాలకు పైగా పరిశోధనా నైపుణ్యంతో, భారతదేశంలోని ప్రధాన ఇంజనీరింగ్ సంస్థలలో (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) 20వ స్థానంలో ఉందని,టిఐఈటి అనేది ఇంజనీరింగ్‌కు ప్రధానమైన, ఇష్టపడే గమ్యస్థానంగా అకడమిక్ ఎక్సలెన్స్ కోరుకునే ఆశావాదులకు వేదికని పేర్కొన్నారు. టిఐఈటి అకడమిక్ వ్యత్యాసానికి బలమైన అంకితభావాన్ని కల్పిస్తూ అర్హత ఉన్న విద్యార్థులకు మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్‌ల ద్వారా గణనీయమైన మద్దతును అందిస్తోందని పేర్కొన్నారు.

# సింగరేణి వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

డిపెండెంట్ల గరిష్ట వయో పరిమితి 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంపు

మందమర్రి , జూన్ 11 ప్రజాజ్యోతి : సింగరేణిలో కారుణ్య ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా వయో పరిమితి నిబంధన వల్ల వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్లకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ విషయంపై కూలంకశంగా చర్చించి సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేదీ నుండి ఈ గరిష్ట వయోపరిమితి సడలింపు స్కీంను వర్తింపజేస్తున్నామని తెలియజేశారు. దీనివల్ల 2018 నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న దాదాపు 300 మందికి తక్షణమే ప్రయోజనం చేకూరనుందన్నారు. అలాగే రానున్న రోజుల్లోనూ మరింత మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గరిష్ట వయో పరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందడం కోసం దొంగ ధ్రువీకరణ పత్రాలతో తప్పుడు మార్గాలను ఆశ్రయించడం జరుగుతోందని.. దాని వల్ల విజిలెన్స్ కేసులను




ఎదుర్కోవడంతోపాటు వారికి వచ్చే అన్ని బెనిఫిట్స్ను కోల్పోతున్నారని. వయో పరిమితి పెంపు వల్ల తప్పుడు మార్గాలను ఆశ్రయించబోరని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పనిచేస్తూ ఎవరైనా కార్మికుడు లేదా ఉద్యోగి మృతి చెందినట్లయితే ఆయన స్థానంలో అతని వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తుంటారు. అలాగే అనారోగ్య కారణాల రీత్యా ఉద్యోగానికి అనర్హులుగా మెడికల్ బోర్డు ప్రకటించిన కార్మికుల వారసులకు కూడా సింగరేణి సంస్థ బదిలీ వర్కర్ గా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది. అయితే ఈ రెండు విభాగాల్లోనూ వారసుల కనిష్ట వయసు 18 సంవత్సరాలుగాను గరిష్ట వయసు 35 సంవత్సరాలుగా పేర్కొనడం జరిగింది. కరోనా సమయంలో దాదాపు రెండేళ్లపాటు మెడికల్ బోర్డు నిర్వహించని కారణంగా కొంతమంది వారసులు గరిష్ట వయోపరిమితిని దాటిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు డిపెండెంట్ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుండి 40 ఏళ్లకు పెంచాలని ఎంతోకాలంగా యాజమాన్యానికి మొరపెట్టుకున్నారు. కొంతమంది కార్మికులు మెడికల్ బోర్డులో అన్ ఫిట్ అయినప్పటికీ. వారి వారసుల వయసు 35 సంవత్సరాలు దాటడంతో ఉద్యోగం పొందే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితి కొన్ని కుటుంబాలలో చోటు చేసుకోవడంతో, ఆ కుటుంబాల వారసులకు ఉద్యోగం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఇటీవల హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆధ్వర్యంలో 441 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సభా కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గరిష్ట వయోపరిమితి 40 ఏళ్లకు పెంచాలని, కార్మికుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను తప్పనిసరిగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సింగరేణి యాజమాన్యంతో జరిగిన సమీక్ష సమావేశాల్లో ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి సంస్థ సీ%డ%ఎండి ఎన్. బలరామ్ ను ఆదేశించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం గరిష్ట వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు సోమవారం సాయంత్రం విడుదల చేయడం జరిగింది. తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గరిష్ట వయోపరిమితి పెంపునకు రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించినందుకు సింగరేణి కార్మికులు తమ హర్షం ప్రకటిస్తున్నారు. ప్రజా పాలనలో కూడా అనేకమంది ఈ విషయంపై దరఖాస్తు పెట్టుకున్నామని, తమ విజ్ఞప్తులను మన్నించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా దీనిపై తమ హర్షం ప్రకటించారు.

## వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం

కన్నుల పండువగా గోపాల కాలువలు

వెంకటాపూర్ లో రెండవ రోజు ఉత్సవాలు

కొల్చారం ప్రజాజ్యోతి : మండల పరిధిలోని వెంకటాపూర్



గ్రామంలో చారిత్రక వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం లో అనువంశిక ధర్మకర్త పట్వారి ప్రసాద్రరావు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కొలచాల కృష్ణ శర్మ మంత్రోత్సాహరణల మధ్య ఘనంగా నిర్వహించారు. వెంకరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు సత్యనారాయణ స్వామి వ్రతం తో పాటు గ్రామ పుర విధుల్లో పల్లకి సేవ గోపాల కాలువలు నిర్వహించి ఉట్టి కొట్టారు.అనంతరం పట్వారి ప్రసాద్ పంతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని మొదటి రోజు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, రెండవ రోజు సత్యనారాయణ



స్వామి వ్రతం గోపాల కాలువలు చేపడుతున్నామన్నారు. వెంకటేశ్వర స్వామి దీవెనలతో వెంకటాపురం గ్రామం తో పాటు మండలంలోని అన్ని గ్రామల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజల సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్వారి ప్రసాద్ పంతులు, శ్రీనివాస్ శర్మ, కృష్ణ శర్మ హైదరాబాద్ నుండి రాఘవేంద్రరావు, నిజాంపేట్ నుండి అన్నారావు, మండలంలోని నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) పొతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఏడుపాయలు డైరెక్టర్ యాద గౌడ్, గౌరీ శంకర్, ధనరాజ్ నరసింహులు,యాదయ్య, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ నెల్లికిష్టయ్య,వెంకటాపూర్ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దు చేయడం కుదరదు

మొదటిపేజీ తరువాయి..

పరీక్షను రద్దు చేయడం అంత సులువు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇది మీరు అనుకున్నంత సులభం కాదు. అలా చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటాయి. అందువల్ల ఈ ఆరోపణలపై మాకు సమాధానాలు కావాలని ధర్మాసనం పేర్కొంది. దీనిపై స్పందన తెలియజేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి నోటీసులు జారీ చేసింది. ఇక, ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల కౌన్సిలింగ్ ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా ఎన్టీఏ తమ సమాధానం తెలియజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ ఏడాది మే 5వ తేదీన నీట్ యూజీ –2024 ప్రవేశ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. జూన్ 4న ఫలితాలను ప్రకటించారు. అయితే తొలుత జూన్ 14న ఫలితాలను వెల్లడిస్తామని చెప్పి.. అంతకంటే ముందే ఓట్ల లెక్కింపు జరుగుతుండగా విడుదల చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఫలితాల్లో 67 మంది విద్యార్థులకు ఆలిండియా మొదటి ర్యాంక్ రాగా, వారిలో ఒకే పరీక్ష కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం పలు అనుమానాలకు దారితీసింది. ఈ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని, ఫలితాల్లోనూ అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు ధ్వజమెత్తాయి. దీంతో ఆరోపణలపై విచారణకు యూపీఎస్సీ మాజీ ఛైర్మన్ సారథ్యంలో నలుగురు సభ్యులతో కమిటీ వేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

## తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. మొత్తం 29, 463 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కాగా.. ఈసారి ఎడ్‌సెట్ పరీక్షలను నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించింది. రాష్ట్రంలోని బీఈడీ కాలేజీల్లో మొత్తం 14, 285 బీఈడీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ ఎడ్‌సెట్ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ర్యాంకు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలో మొత్తం 96.90 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది ఎడ్‌సెట్ పరీక్షకు 27,495 మంది అభ్యర్థులు హాజరుకాగా.. 26,994 అభ్యర్థులు (98.18శాతం ) ఉత్తీర్ణత సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మే 23న రెండు సెషన్లలో టీజీఎడ్‌సెట్–2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్‌లో ప్రవేశపరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సెషన్‌లో నిర్వహించిన పరీక్షకు 16,929 మందికి గానూ 14,633 మంది, రెండో సెషన్ 16,950 మందికి గానూ 14,830 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 87శాతం హాజరు శాతం నమోదైంది. ఈ ఏడాది నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎడ్‌సెట్ పరీక్షల బాధ్యత చేపట్టింది. ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష ద్వారా రెండేళ్ల బీఎడ్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు. రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో మొత్తం 14285 బీఈడీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## వైద్యశాఖ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

అలంపూర్ (ప్రజాజ్యోతి) జూన్ 11: జోగులాంబ గద్వాల జిల్లాలోని నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులపై ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సంపత్ కుమార్ , జిల్లా జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు జిల్లా ఇన్చార్జిగా ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహని మంగళవారం సెక్రటేరియట్ లో కలిసారు. ఈ సందర్భంగా గద్వాల్,



అల్లంపూర్ నియోజకవర్గాలలో పెండింగ్ లో ఉన్నటువంటి పనులను గురించి చర్చించారు. అల్లంపూర్ లో ఉన్నటువంటి రిజర్వాయర్లను, వంద పడకల ఆసుపత్రిలో వైద్యులు పనిచేసే సిబ్బంది నియామకాలపై, గద్వాల్ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ, పబ్లిక్ హెల్త్ సెంటర్లు వంటి అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వీలైనంత తొందరలో అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ మంత్రితో అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, గద్వాల్ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య కోరారు. వారు లేవనెత్తిన అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహకారంతో మీ జిల్లాకు నిధులను కేటాయించి వీలైనంత త్వరగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తానని జిల్లా అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు.

## దేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్ అండ్ లగ్జరీ లైఫ్‌స్టైల్ ప్రారంభం

- జూన్ 13వరకు హెచ్ఐసిసి నోవాటెల్ వేదికగా ఎగ్జిబిషన్
- ప్రారంభోత్సవంలో సందడి చేసిన సినీతారలు,మోడల్స్

హైదరాబాద్,( ప్రజాజ్యోతి ) : దేశంలోనే అతిపెద్ద ఫ్యాషన్ అండ్ లగ్జరీ లైఫ్ స్టైల్ గా పేరుగాంచిన హైలైఫ్ ఎగ్జిబిషన్ మంగళవారం హెచ్ఐసిసి నోవాటెల్ వేదికగా నిర్వాహకులు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి




నటి తేజస్వి మడివాడ, ఇనయ సుల్తాన (బిగ్‌బాస్–తెలుగు ఫేమ్), అనేక మంది ఫ్యాషన్ ప్రేమికులు హాజరై సందడి చేశారు. జూన్13వరకు హైటెక్ సిటీలోని హెచ్ఐసిసి నోవాటెల్‌లో ఫ్యాషన్, గ్లామర్, స్టైల్ అండ్ లగ్జరీల అద్భుతమైన ప్రదర్శనను అందిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిస్టర్. ఏబీ డొమినిక్ ఎండి అండ్ సీఈఓ హై లైఫ్ ఎగ్జిబిషన్స్ ఎండి ,సిఈఓ ఎబి డొమినిక్ మాట్లాడుతూ.. హై లైఫ్ ఎగ్జిబిషన్ ఎల్లప్పుడూ భారతదేశంలో అత్యంత ఇష్టపడే , ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యాషన్,లైఫ్‌స్టైల్, లగ్జరీ, వెడ్డింగ్ షాపింగ్ ప్రియులకు ప్రత్యేకమైన ఫ్యాషన్, లైఫ్‌స్టైల్‌ను అందిస్తున్నామని, వెడ్డింగ్ షాపింగ్ స్పెషల్ ఎగ్జిబిషన్ డిజైనర్ వేర్ అందమైన సేకరణను కలిగి ఉందని పేర్కొన్నారు.



## నేడు టెట్ ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి..

టెట్ ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టెట్ రాసిన అభ్యర్థులు ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో మే 20 నుంచి జూన 2 వరకు టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మొదటి సారిసగా ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించారు. టెట్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 3న అధికారులు విడుదల చేశారు. దానిపై అభ్యంతరాలు స్వీకరించి తుది ఆన్సర్ కీని రూపొందించింది. జూన్ 12న ÷నైల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను వెల్లడించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి టెట్ పరీక్షలకు మొత్తం 2,86,381 దరఖాస్తు చేసుకోగా.. వారిలో పరీక్షలకు 2,36,487 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో పేపర్–1 పరీక్షకు మొత్తం 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా పేపర్–2 పరీక్షకు 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉండటంతో ఉపాధ్యాయ ఉద్యోగార్థులు టెట్ పరీక్షకు ప్రాధాన్యమిస్తారు. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించాల్సి ఉంటుంది. కాబట్టి బీఎడ్, డీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులు టెట్ పరీక్షలో మంచి స్కోర్ సాధించేందుకు పోటీపడు తుంటారు. టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్–1, 150 మార్కులకు పేపర్–2 నిర్వహించారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్–1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు– 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్–1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు– 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు – 60 మార్కులు కేటాయించారు. పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ–ఎస్టీ–దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.మరోవైపు టెట్ ఫలితాలను వెల్లడించనుండగా.. తెలంగాణలో 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ–2024 దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభంకాగా... డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు. పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS